జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 30 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 206 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## విదేశీ సినిమాలపై 100 శాతం సుంకం


- భారతీయ సినిమాలపై పడనున్న ప్రభావం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాలో షూటింగ్ జరగని అన్ని సినిమాలపై 100% టారిఫ్‌లు మిగతా1 2లో..

## ఓటర్ల ప్రత్యేక సవరణను వ్యతిరేకించిన కేరళ అసెంబ్లీ

తిరువనంతపురం, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్, ప్రతిపక్ష యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ మిగతా 2లో..

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. 31 జిల్లాల్లో 565 మండలాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ క్షణం నుంచే ఎన్నికల నిబంధనలు అమలులోకి వస్తాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జెడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.-మొత్తం గ్రామ పంచాయితీలు 12,733లకు గానూ 1,12, 288 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.



# మోగిన స్థానిక ఎన్నికల నగారా

## బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్‌క్లియర్

- మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ
- తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు
- తరువాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని వెల్లడి
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు
- అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- అక్టోబర్ 31, నవంబర్ 4, 8లలో పంచాయతీ ఎన్నికలు
- నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫలితాలు



హైదరాబాద్,సెప్టెంబర్29(ప్రజాజ్యోతి: తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు మిగతా 2లో..

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు



## ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్

## కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు

## ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు

# స్థానిక సమరానికి బీజేపీ సై..

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ప్రజలు విసిగిపోయారు
- స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం
- బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు



హైదరాబాద్, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. మిగతా 12లో..



# నగరంలో పేదలకు రూ.5కే ల్పాహారం

## రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్,సెప్టెంబర్29(ప్రజాజ్యోతి: హైదరాబాద్‌లోని పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరా క్యాంటీన్' పథకాన్ని రేవంత్ సర్కార్ ప్రారంభించింది. ఈ పథకం ద్వారా కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, ఐదు రూపాయలకే మధ్యాహ్న భోజనం అందించనున్నారు. మోతీనగర్, మింట్ కాంపౌండ్ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కూడా పాల్గొన్నారు. ఈ పథకం కింద ఒక్కో అల్పాహారంపై జీహెచ్ఎంసీ రూ. 14, మిగతా 12లో..

## ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వండి

### సుప్రీంకోర్టును ఆశ్రయించిన సహారా

న్యూఢిల్లీ, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి): సహారా గ్రూప్ కంపెనీల కంపెనీ పాలసీ మేకర్స్ ఈ గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మహారాష్ట్రలోని అంబీ వ్యాలీ, లక్నోలోని షహరా సిటీతో సహా వివిధ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించడానికి అనుమతి కోరుతూ సహారా ఇండియా కమర్షియల్ కార్పొరేషన్ మిగతా 12లో..

## సినీ కార్మికుల సమస్యలపై కమిటీ

- కమిటీకి ఛైర్మన్‌గా దాన కిశోర్ ఎంపిక
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి): తెలుగు సినీ పరిశ్రమలో పని చేసే కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో సినీ కార్మికుల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీకి ఛైర్మన్‌గా కార్మిక శాఖ కమిషనర్ దాన కిశోర్ వ్యవహరించనున్నారు. దాంతో మిగతా 12లో..

## రంగారెడ్డి-పాలమూరు ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా.?

### కేటీఆర్‌కు మంత్రి జూపల్లి సవాల్

హైదరాబాద్, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డిపై కేటీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. పాలమూరు మిగతా 12లో..

# దేశంలోనే అతి పెద్ద పైరసీ నెట్‌వర్క్

- పట్టుకున్న రాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు
- ఆరుగురు సభ్యుల ముఠా అరెస్ట్
- పైరసీతో నిర్మాతలకు కోట్లల్లో నష్టాలు
- మొదటిసారిగా పైరసీ గ్యాంగ్ అరెస్ట్
- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి): ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఇండస్ట్రీని పైరసీ భూతం వెంటాడుతూనే ఉంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే హై క్వాలిటీతో ఆన్‌లైన్‌లో మూవీస్ లింక్స్ వచ్చేస్తున్నాయి. తాజాగా తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పైరసీపై ఉక్కుపాదం మోపారు. దేశంలోనే అతి పెద్ద పైరసీ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశారు. ఆరుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ముఠా సభ్యులు తెలుగు, హిందీ, తమిళం సహా అనేక భాషల సినిమాలను రిలీజ్ అయిన రోజే థియేటర్లలో రికార్డు చేసి అమ్ముతున్నట్లు గుర్తించారు. క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు ఈ పైరసీ వల్ల ఇండస్ట్రీకి దాదాపు రూ.22 వేల కోట్ల నష్టం జరిగినట్లు తెలిపారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం... మిగతా 2లో..



# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం



## సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

## ప్రభుత్వంపై బీఆర్ఎస్ బురదజల్లుతూ విమర్శలు

## మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,సెప్టెంబర్29(ప్రజాజ్యోతి: బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని మిగతా 12లో..

## గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ



హైదరాబాద్,సెప్టెంబర్29(ప్రజాజ్యోతి: హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. మంత్రి సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు.

# సంపాదకీయం

## ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !

ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికులు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మనవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజాయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌ను చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకున్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓటమిలో తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించారు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్టులు పెట్టారు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఏనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజ్‌లో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంతో బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి.. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారు.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా



మొదటిపేజీ తరువాయి..

తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉ ండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15
ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19
ఎన్నికల తేదీ- అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు- అక్టోబర్ 31

గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4

గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8

## విదేశీ సినిమాలపై 100 శాతం సుంకం

మొదటిపేజీ తరువాయి..

విధించనున్నట్టు ప్రకటించారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ఈ ప్రకటన చేస్తూ, "మా సినిమా బిజినెస్‌ను ఇతర దేశాలు చిన్నపిల్లల చేతిలో చాక్లెట్‌ను దొంగిలించినట్లుగా తీసుకున్నాయని" విమర్శించారు. మే నెలలో మొదటిసారిగా ఈ ఆలోచనను ముందుగా ప్రస్తావించిన ట్రంప్, ఇప్పుడు దీన్ని అమలు చేస్తామని ధృవీకరించారు. ట్రంప్ తన పోస్ట్‌లో, "అమెరికా సినిమా పరిశ్రమ మరణిస్తోంది. ఇతర దేశాలు మా ఫిల్మ్‌మేకర్లు, స్టూడియోలను ట్యాక్స్ ఇన్సెంటివ్స్‌తో ఆకర్షిస్తున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా, విదేశాల్లో షూటింగ్ జరుపుకున్న అన్ని సినిమాలపై 100% టారిఫ్ విధిస్తాను" అని పేర్కొన్నారు. మేలో మొదటిసారిగా ఈ ఆలోచనను ప్రస్తావించినప్పటికీ, ఇప్పుడు దీన్ని "నేషనల్ సెక్యూరిటీ థ్రెట్"గా పేర్కొని అమలు చేస్తామని చెప్పారు. మెల్ గిబ్సన్, సిల్వెస్టర్ స్టాలోన్, జాన్ వాయిట్ వంటి హాలీవుడ్ స్టార్లను "స్పెషల్ అంబాసిడర్లు"గా నియమించి, పరిశ్రమను "బిగ్గర్, బెటర్, స్ట్రాంగర్" చేస్తామని హామీ ఇచ్చారు. టారిఫ్‌లు వస్తువులపై మాత్రమే వర్తిస్తాయి, సర్వీసెస్‌పై కాదని ట్రంప్ నిర్ణయం కోర్టుల్లో నిలబడదని కొంత మంది అంటున్నారు. విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం అవకాశం ఉంది. యూఎస్ మార్కెట్ భారతీయ సినిమాలకు ముఖ్యమైన ఓవర్సీస్ ఆదాయ మూలం. సంవత్సరానికి సుమారు 100 మిలియన్ డాలర్లు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ టారిఫ్‌లు అమలైతే, యూఎస్ డిస్ట్రిబ్యూటర్లు భారతీయ సినిమా రైట్స్ కొనుగోలు చేయడానికి వెనుకాడతారు. ట్రంప్ ప్రకటన ప్రకారం, యూఎస్ బయట తయారైన అన్ని సినిమాలపై 100 శాతం టారిఫ్ విధిస్తారు. ఉ దాహరణకు, ఒక భారతీయ సినిమా యూఎస్ డిస్ట్రిబ్యూటర్ రైట్స్‌ను 1 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తే, అదనంగా 1 మిలియన్ డాలర్ల టారిఫ్ చెల్లించాలి. మొత్తం ఖర్చు 2 మిలియన్ డాలర్లు అవుతుంది. ఇది డిస్ట్రిబ్యూటర్లకు ఆర్థిక భారాన్ని కలిగిస్తుంది, ఫలితంగా టికెట్ ధరలు పెరిగి, ప్రేక్షకులు తగ్గవచ్చు. భారతీయ సినిమాలు యూఎస్‌లో ప్రవాసులు మార్కెట్‌పై ఆధారపడతాయి. ఈ మార్కెట్‌లో హిందీ సినిమాలు 40-60% ఓవర్సీస్ ఆదాయం, సౌత్ ఇండియన్ సినిమాలు 12-70% ఆదాయం పొందుతాయి.

గత 10 సంవత్సరాల్లో భారతీయ సినిమాలు యూఎస్ బాక్సాఫీస్‌లో అద్భుత ప్రదర్శన చేశాయి. %×వీణ\% డేటా ప్రకారం, టాప్ 10 సినిమాలు మొత్తం 100 మిలియన్ డాలర్లకు పైగా సంపాదించాయి. ఈ టారిఫ్‌లు అమలైతే, ఇలాంటి హిట్‌లు దూరమవుతాయి. టారిఫ్‌లు అమలైతే, డిస్ట్రిబ్యూటర్లు భారతీయ సినిమాలు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవచ్చని అంటున్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

మొదటిపేజీ తరువాయి..

వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉ ంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు.

## ఓటర్ల ప్రత్యేక సవరణను వ్యతిరేకించిన కేరళ అసెంబ్లీ

మొదటిపేజీ తరువాయి..

కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు. ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్' అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.

## రాష్ట్రంలో ఫుల్‌గా రియల్‌ఎస్టేట్ దందా

హైదరాబాద్, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డికి రియల్‌ఎస్టేట్ దందా తప్పిదే ఇంకేం తెలియదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా ఫుల్‌గా నడుస్తున్నదని ఆరోపించారు. ఓ పథకం ప్రకారం ఎల్ అండ్ టీ సంస్థపై ఒత్తిడి తెచ్చి హైదరాబాద్ మెట్రో నుంచి తప్పించారని, తద్వారా రూ.వెయ్యి కోట్లు లాభం పొందాడన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోకు ఉన్న రూ.35వేల కోట్ల ఆస్తులను ఆదాని, మెగాకి కట్టబెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ ప్రజలను మోసం చేసి తెలంగాణ ప్రజలపై రుద్దాలని చూస్తున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంటేనే ప్రకలకు ఒక జోక్ అయిందని ఎద్దేవా చేశారు. పెరుగుతున్న జనాభాకు ఇంకో 50 ఏండ్లకు సరిపోయే పద్ధతుల్లో మెట్రోను మూడు ఫేజ్‌ల్లో విస్తరించాలని కేసీఆర్ ఆనాడు చెప్పారని గుర్తుచేశారు. దీనికి క్యాబినెట్ సమావేశంలో చర్చ చేసి, మంత్రుల అభిప్రాయాలను తీసుకొని అవసరమున్న చోట మెట్రో విస్తరణ చేయడానికి ప్రణాళికలు చేశారని తెలిపారు. మూడు ఫేజ్‌ల్లో హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలకు అనువుగా ఉండేవిధంగా, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కలుపుతూ మెట్రోను కట్టాలని కేసీఆర్ ప్రణాళికలు చేశారన్నారు. ముఖ్యమంత్రి ఒక మాట మాట్లాడితే, మంత్రులు, ఎమ్మెల్యేలు మరో మాట మాట్లాడుతున్నారు. ఫ్యూచర్ లేని సిటీ ఫ్యూచర్ సిటీ అన్నారు. జనమే లేని చోట, ఇండ్లు లేని చోట, జనావాసాలు లేని చోట ఫోర్త్ సిటీకి రోడ్లు వేస్తా, మెట్రో తీసుకోపోతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని మండిపడ్డారు. గురుశిష్యులు ఇద్దరు కలిసి ఒకే రైలులో అమరావతికి వెళ్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క తట్టెడు మట్టి కూడా వేయలేదు. ఇల్లు లేని దగ్గర రోడ్లు వేయడం రేవంత్ మూర?త్వమే అవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి అని ప్రజలు నమ్మడం లేదని, ఈ ప్రభుత్వంపై విశ్వాసం లేదన్నారు.వీళ్ళు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా?. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మైక్ ముందు ట్రిపుల్ ఆర్ రోడ్డు వెంటనే పూర్తి చేస్తామని అంటాడు.. బాధితులు వెళ్తే అది ఇప్పట్లో అవ్వదు వెళ్లిపోండి అని అంటాడు. సినిమాలకు ముందు రోజు టికెట్ రేట్లు పెంచితే, తనకు తెలియకుండా పెంచారు అని అంటాడని విమర్శించారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు లిక్కర్ బ్రాండ్లను తనకు తెలియకుండా మార్చారని, నోటిఫికేషన్లు ఇచ్చారని అంటాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుద్యోగులకు ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసింది అంటాడు.. మళ్ళీ పొద్దుగాల రేవంత్ రెడ్డికి, నాకు మధ్య గ్యాప్ ఏమి లేదని అంటాడని ఎద్దేవా చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ ప్రభుత్వంలో కమిషన్ల దందా నడుస్తుంది.. పొల్యూషన్ చేస్తున్న కంపెనీలను తగలబెడుతా అని అంటాడు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నా నియోజకవర్గంలో వరదలు వచ్చాయి, మా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశాడు. ప్రపంచ బ్యాంకు కేంద్రం అనుమతి లేకుంటే రాష్ట్ర ప్రభుత్వానికే అప్పు ఇవ్వదు, ఆయన తన నియోజకవర్గానికి అప్పు ఇవ్వాలని లేఖ రాశాడు. చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసలు రిజర్వేషన్లే సరిగ్గా చేయలేదని చీఫ్ సెక్రటరీకి లేఖ రాశాడు. అసలు ఈ ప్రభుత్వంలో ఏం నడుస్తుందని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

# దేశంలోనే అతి పెద్ద పైరసీ నెట్‌వర్క్



మొదటిపేజీ తరువాయి..

'ఈ పైరసీ గ్యాంగ్ చాలా కాలంగా యాక్టివ్‌గా ఉంది. ముఠా సభ్యులు చాలా కాలంగా సినిమాలను సీక్రెట్‌గా థియేటర్లలో హిడెన్ కెమెరా ద్వారా రికార్డ్ చేసి వాటిని టెలిగ్రామ్, ప్రోటాన్ మెయిల్ వంటి ప్లాట్ ఫామ్స్‌లో అప్‌లోడ్ చేసే వారు. అరెస్టైన వారిలో ఎక్కువ మంది హైదరాబాద్, పరిసర ప్రాంతాల వారే. వారి నుంచి ల్యాప్‌టాప్స్, హార్డ్ డిస్కులు, ఇంటర్నెట్ డివైస్‌లు, ఇతర సాంకేతిక సామగ్రి స్వాధీనం చేసుకున్నాం.' అని చెప్పారు.త 18 నెలల్లో ఈ నెట్వర్క్ 40కి పైగా తెలుగు సినిమాలను లీక్ చేసినట్లు చెప్పారు పోలీసులు. 'థియేటర్‌లో రిలీజ్ కాగానే అవి అక్రమ వెబ్ సైట్లలోకి అందుబాటులోకి వచ్చేవి. ఈ ముఠా అంతర్జాతీయ పైరసీ ప్లాట్ ఫాంలతో వెబ్‌సైట్లతో కూడా సంబంధం కలిగి ఉంది. వారి క్రిప్టో వాలెట్ ట్రాన్సాక్షన్స్ ట్రాక్ చేసి లొకేషన్‌ను ట్రేస్ చేశాం.' అని వెల్లడించారు.తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ యాంటీ వీడియో పైరసీ సెల్ కంప్లైంట్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. అలాగే, 'హ్యాష్ ట్యాగ్ సింగిల్' సినిమా పైరసీపైనా గతంలో పోలీసులకు ఫిర్యాదు అందింది. జులై 3న వనస్థలిపురానికి చెందిన కిరణ్‌ను అరెస్ట్ చేసి విచారించగా.. ఈ పైరసీ ముఠా దుబాయ్, నెదర్లాండ్, మయన్మార్‌లో ఉ న్నట్లు గుర్తించారు. అలాగే, ఈటీవీ విన్ కంటెంట్ పైరసీ చేసి అమ్ముకున్న మరో నిందితుడిని సైతం అరెస్ట్ చేశారు. థియేటర్లలో ప్లే అయ్యే శాటిలైట్ కంటెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను క్రాక్ చేసి... ఏజెంట్లకు రికార్డ్ కెమెరాలు అందజేసి రహస్యంగా ఎలా రికార్డ్ చేయాలో నేర్పిస్తున్నారు. అలాగే, వారికి టికెట్స్ బుక్ చేసి థియేటర్లలోనూ రికార్డు చేయిస్తున్నారు. చొక్కా జేబులు, పాప్ కార్న్ డబ్బా, కోక్ టిన్లలో కెమెరాలు పెట్టి మూవీ షూట్ చేస్తున్నారు. ఏజెంట్లకు కూడా క్రిప్టో కరెన్సీ రూపంలోనే కమీషన్ అందిస్తున్నట్లు గుర్తించారు. ఈ ముఠా అరెస్ట్ కావడం సినీ పరిశ్రమకు గుడ్ న్యూస్ అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధి అన్నారు. 'కేవలం 2024లోనే పైరసీ వల్ల రూ.3,700 కోట్లు నష్టపోయాం. ఈ గుంపు సౌత్ ఇండియన్ సినిమాలపై తీవ్ర ప్రభావం చూపుతూనే ఉంది.' అని చెప్పారు. మూవీ పైరసీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. నిందితులకు ఏడేళ్ల జైలు, జరిమానా విధిస్తామని అన్నారు. సినిమాల పైరసీ వల్ల నిర్మాతల కష్టం వృథా అవుతోందని.. ఈ పరిశ్రమ బాగా ప్రభావానికి గురవుతోందని హైదరాబాద్ సీపీసీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. పైరసీపై తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. నాలుగు నెలలు కష్టపడి దర్యాప్తు చేశామని గుర్తుచేశారు. దేశంలో మొదటి సారి పైరసీ చేస్తున్న ఓ గ్యాంగ్‌ను పట్టుకున్నామని వెల్లడించారు. 2023లో భారత దేశంలోని చిత్ర పరిశ్రమ రూ. 22,400 కోట్లు పైరసీతో నష్టపోయిందని చెప్పుకొచ్చారు సీపీ సీవీ ఆనంద్. 2024లో తెలుగు చిత్ర పరిశ్రమ రూ. 3700 కోట్లు నష్టపోయిందని తెలిపారు. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. పైరసీ మూవీస్ వల్ల ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు కూడా ప్రేక్షకులు అలవాటు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓ వెబ్‌సైట్, టెలిగ్రామ్ ద్వారా పైరసీ మూవీలు స్ట్రీమింగ్ చేస్తున్నారని వివరించారు. సర్వర్స్ హ్యాకింగ్‌తో పాటు క్యామ్ కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారని తెలిపారు. బెట్టింగ్ గేమింగ్ యాప్స్ నిర్వాహకులు పైరసీ చేసేవారికి డబ్బులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు సీపీ సీవీ ఆనంద్. బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పైరసీ మూవీల ద్వారా వారి యాప్‌లను ప్రచారం చేసుకుంటున్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. తమిళ్ బ్లాస్టర్స్, ఫైవ్ మూవీ రూల్స్, తమిళ్ మూవీ వెబ్‌సైట్ లలో పైరసీ సినిమాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జానా కిరణ్ కుమార్ అత్తాపూర్‌లోని మంత్ర మాల్ థియేటర్‌లో సినిమా కాపీ చేశాడు. ఫిర్యాదు అనంతరం 44 మంది అనుమానితులను విచారించిన తర్వాత అసలు నిందితుడు జానా కిరణ్ కుమార్‌గా తేలింది. చాలా సినిమాలని అత్తాపూర్‌లోని మంత్ర థియేటర్‌లో మొబైల్‌తో రికార్డ్ చేసి సిరిల్ అనే వ్యక్తికి అందచేశారు. నలభై మూవీలు థియేటర్‌లో కాపీ చేశాడు. ప్రతి సినిమాకు 300 నుంచి 400 డాలర్లను బిట్ కాయిన్స్ రూపంలో కిరణ్ కుమార్ తీసుకుంటున్నాడు. అనంతరం క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ ప్లాట్ ఫాంని ఉపయోగించి ఇండియన్ కరెన్సీలోకి మార్చుకుంటున్నారు. సినిమా పైరసీ చేయడానికి అనువైన సీటు చూసుకుని.. టికెట్ బుక్ చేసుకుని హై ఎండ్ కెమెరా ఉన్న ఫోన్‌తో రికార్డ్ చేస్తారు. స్క్రీన్ ఆఫ్ ఉన్నా కెమెరాల్లో వీడియో రికార్డ్ చేసే యాప్ ద్వారా అనుమానం రాకుండా ఇదంతా చేస్తున్నారు. అలాగే, బీహార్‌కు చెందిన అర్సలన్ అహ్మద్ కూడా హిందీ భోజ్‌పురి సినిమాలు రికార్డ్ చేసి సిరిల్‌కు పంపుతాడు' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

## తన స్టాప్ వచ్చిసింది..
### ప్రయాణం కొనసాగుతుంది చివరి రోజు బస్‌లో ప్రయాణం.. సజ్జన్నార్ ఆసక్తికర ట్వీట్

హైదరాబాద్,సెప్టెంబర్29(ప్రజాజ్యోతి: తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ కావడంపై వీసీ సజ్జనార్ భావోద్వేగానికి లోనవుతూ తన 'ఎక్స్' ఖాతాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన స్టాప్ వచ్చేసిందని.. బస్సు దిగి కొత్త మార్గం వైపు అడుగులేసే సమయం వచ్చిందని ఆయన పోస్ట్ చేశారు. ప్రయాణాలు వస్తుంటాయని, ప్రయాణికులు దిగిపోతుంటారని.. కానీ రోడ్డు మాత్రం ఎప్పటికీ అలానే ముందుకు సాగుతుందని సజ్జనార్ ట్వీట్ చేశారు. బస్ పార్క్ చేసి.. సరికొత్త సవాల్ వైపు దూసుకెళ్లాల్సిన సమయం



వచ్చిందని తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీకి లైఫ్ లైన్ అయిన ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థతో, ఉద్యోగులతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అన్నారు. నాలుగేళ్ల పాటు ఎండీగా పని చేశానని.. ఈ సమయంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆర్టీసీ ఎండీ నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీ అవుతున్న క్రమంలో.. ఆర్టీసీ అధికారులు బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళా భవన్‌లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేశానని సజ్జనర్ అన్నారు. ఉద్యోగులపై దాడులు జరిగినప్పుడు, కఠినంగా వ్యవహరించమని పేర్కొన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన ఓ యాడ్‌లో ఆర్టీసీ సంస్థను ప్రతిష్టను దిగజారిన విషయంలో లీగల్ నోటీసులు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నాలుగేళ్ళ సమయంలో ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించిన ఉద్యోగులకు సజ్జనర్ ధన్యవాదాలు తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీ ఎండీగా తన చివరి రోజున వీసీ సజ్జనార్ ప్రజా రవాణాపై తన అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికుడిలా లక్డీకాపుల్ - టెలిఫోన్ భవన్ బస్టాండ్ నుంచి బస్‌భవన్ వరకు బస్సులో ప్రయాణించారు. యూపీఐ పేమెంట్ చేసి కండక్టర్ వద్ద సొంత ఖర్చుతో టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో ముచ్చటించారు. వీసీ సజ్జనార్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీపై వెళుతున్న సంగతి తెలిసిందే.

## కోల్ ఇండియాలో మాదిరిగా దసరా పండగ సెలవు తేదిని మార్చాలి

– టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టీ మణి రామ్ సింగ్




**మంచిర్యాల, 29, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** కోల్ ఇండియాలో దసరా పండగ సెలవును మార్చారని అదేవిధంగా సింగరేణి యజమాన్యం కూడా మార్చాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) ప్రధాన కార్యదర్శి టీ మణి రామ్ సింగ్ సోమవారం కోరారు . సెకండ్ అక్టోబర్ న గాంధీ జయంతి, విజయదశమి లను ఒక్కటే రోజు జరుపుకొనుటకు పేడ్ హాలిడేగా సర్కులర్ ఇచ్చారని .దాని ప్రకారంగా పండగలు జరుపుకోవాలని తెలిపారని, అయితే గాంధీ జయంతి రోజున దసరా పండుగ కూడా వచ్చినందున సెలవును అక్టోబర్ మూడకు మారచాలనినారు. మార్చాలని గాంధీ జయంతి నాడు జీవహింస చేయకూడదని, అయితే తెలంగాణలో తెలుగు వారందరికీ దసరా పండగను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. గాంధీ జయంతి కారణంగా దసరా పండుగను గనులపై మైసమ్మ ఉత్సవాలను సింగరేణి ఉద్యోగులు ఘనంగా జరుపుకోలేకపోతున్నారనరు. కాబట్టి సింగరేణిలో కోల్ బెల్ట్‌లో కార్మికుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు ఈ విషయ్యాన్ని ముఖ్యమంత్రి, సింగరేణి సీఎండిల దృష్టికి తీసుకువెళ్లి పండుగ తేదీ మార్పు ప్రకటించే విధంగా ఒత్తిడి పెంచాలన్నారు . లేని యెడల సింగరేణివ్యాప్తంగా అన్ని జిఎం ఆఫీస్ లో ముందు ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో టిఎన్టియుసి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.నారాయణ, ఎస్సీఎల్‌యు ఉపాధ్యక్షులు ఓ జీవరత్నం, జిల్లా కార్యదర్శి టిఎన్టియుసి పి కొమురయ్య, మాదాసి గోపాల్, ఆర్ రాజయ్య, గైన తిరుపతి, ఎండి సుభాన్ లు పాల్గొన్నారు.

## యూరియా బస్తాలు అక్రమ తరలింపుపై వ్యవసాయ అధికారికి ఫిర్యాదు



**మంచిర్యాల, 29, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా వేమన పల్లి మండలం నీల్వాయి గ్రామంలో ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారికి భార తీయ జనతా పార్టీ వేమన పల్లి మండల అధ్యక్షులు ఏటా మధుకర్ యూరియా బస్తాలు అక్రమ తరలింపు పై సోమవారం ఫిర్యాదు చేశారు . నిన్నటి రోజున నీల్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి రైతులకు పంపిణీ చేయడానికి యూరియా బస్తాలతో లారీ లోడు వచ్చిందని, ఈ లారీ ని మార్గమధ్యంలో ఆపి వేరొక వాహనం (ట్రాక్టర్) లోకి బస్తాలను అక్రమంగా తరలించారని ఈ సందర్భంగా ఏటా మధుతెలిపారు . దేశ ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయంపై దృష్టి పెట్టి రైతుల కోసం ఒక బస్తాకు సుమారు 3 వేల రూపాయల సబ్సిడీ ఇచ్చి రైతులకు యూరియాను సరఫరా చేస్తున్నారని, కాగా ఈ యూరియాను రైతులకు ఇవ్వకుండా నాయకులకు, దళారులకు యూరియా బస్తాలను అక్రమంగా ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు . యూరియా బస్తా కోసం రైతులు క్యూ లైన్ లు కట్టి గంటల తరబడి లైన్ లో నిలబడి ఎండకు తట్టుకోలేక సొమ్మసిల్లి పడిపోతున్నారని, అయినా రైతులకు అందడం లేదని కానీ, నాయకులకు, దళారులకు యధేచ్ఛగా యూరియా బస్తాలను అక్రమంగా ఇస్తున్నారని ఆరోపించారు . కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఎరువులను సకాలంలో ఇచ్చినప్పటికీ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో ఇలా అక్రమార్కుల చేతుల్లోకి యూరియా వెళు తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎరువులను, రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో అందించాలని కోరారు . నిన్న జరిగిన యూరియా అక్రమ తరలింపు పై సమగ్ర విచారణ చేపట్టి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల చరణ్ రాజ్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు కుర్మ లస్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నగర్‌లో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా...

– ఘనంగా సరస్వతి దేవికి పూజా కార్యక్రమం



**మంచిర్యాల, 29, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల శ్రీ సూర్యానగర్‌లో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను భక్తీ, శ్రద్ధలతో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి కమిటి సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు రక రకాల పూజలు, అన్నదాన కార్యక్రమాలు, ఆద్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాల లో భాగంగా ఉత్సవాల ఎనిదవ రోజు సోమవారం దుర్గామాత వద్దా సరస్వతి దేవి పూజా కార్యక్రమాన్ని కన్నుల పండుగగా బాల,బాలికలతో పురోహితులు బ్రహ్మశ్రీ పూసాల విజయ శర్మ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తమ పిల్లలతో వచ్చి అమ్మవారి సన్నిధిలో అక్షర అబ్యాసం చేయించుకున్నారు. అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సరస్వతీ పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



## వైభవంగా సరస్వతీ అవతారం చిన్నారులకు అక్షరభ్యాసాలు

– జ్ఞాన సరస్వతిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి – పులకించిన భక్త జనం






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో పలు దుర్గా మండలిల వద్ద సరస్వతి అవతారంలో దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనాన్ని కలిగించారు ఈ సందర్భంగా మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి అమ్మవారి జన్మ నక్షత్రం పురస్కరించుకొని దుర్గా అమ్మవారిని సరస్వతి రూపంలో అలంకరించారు స్థానిక బాగుల వాడలో ఆంజనేయస్వామి ఆలయ దుర్గ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గా అమ్మవారిని సరస్వతీ అమ్మవారిగా అలంకరించి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పేద పండితులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ సరస్వతి పూజ చేసి భక్తులకు సరస్వతి మంత్రాన్ని ఉపదేశం చేసి సరస్వతీ కంకణాలను అందించారు. అలాగే విశేష సంఖ్యలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేశారు. గత 45 సంవత్సరాలుగా నవరాత్రులలో ఈ మూలా నక్షత్రం రోజున అనేకమంది చిన్నారులు ఇక్కడ అక్షరాభ్యాసం చేయించుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. పూజా కార్యక్రమం అనంతరం విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని, అమ్మవారి ఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## ప్లాంట్‌లో మరో ప్రమాదం

- సిఐఎస్ఎఫ్ ఉద్యోగి మృతి
- పవర్ ప్లాంట్ లో ప్రమాదాలే తప్ప భద్రత ఎక్కడ ?
- సింగరేణి అధికారులదే నిర్లక్ష్యం అంటున్న కార్మికులు
- మృత్యువాత పడుతున్న కార్మికులతో పాటు ఉద్యోగులు
- వరుస ప్రమాదాలు జరుగుతున్న కాన రాదా





**జైపూర్: సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో పనిచేసే కార్మికులతో పాటు ఉద్యోగులు మృత్యువాత పడుతున్నారు,సింగరేణి అధికారుల నిర్లక్ష్యంతో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సింగరేణి అధికారులు నిర్లక్ష్యం ఎం దుకు వహిస్తున్నారని కార్మికులవి ప్రాణాలు కావా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటా రెండా ప్లాంటు మొదలైన దగ్గర నుండి ఎన్నో ప్రమా దాలు జరిగిన కార్మికులు మృత్యువాత పడుతున్న భద్రత మాత్రం కరు వైపోయిందని అన్నారు. సిఐఎస్ఎఫ్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహి స్తున్న ఉద్యోగి సోమవారం ఉదయం అడ్మిట్ బిల్డింగ్ సమీపంలో ఉన్న గేటును వేసే క్రమంలో ప్రమాదవశాత్తు మీద పడి ప్రమాదం జరుగగా వెంటనే గోదావరిఖని ఆస్పత్రికి తరలించడంతో వైద్యులు నిర్ధారించి మరణించినట్లు తెలిపారు,పోలీసులతోపాటు కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించినట్లు తెలిసింది,2 నెలల క్రితం జైపూర్ మండలానికి చెందిన ఓ వ్యక్తికి పెద్ద ప్రమాదం జరిగింది,ఆ కార్మికుడు పనిచేస్తూ ఉండగా తన కన్నుకు తీవ్ర గాయమై చూపు పూర్తిగా మందలించింది,ఇది ఇలా ఉండగానే గంగిపల్లి గ్రామానికి చెందిన కార్మికుడికి కాలు కు రోబో 2 అనే మిషన్ తగలడంతో కాలు విరిగి హాస్పిటల్‌లో ఉన్నాడు. రెండు రోజుల క్రితం పెగడపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కి పెదవి కింది భాగంలో ప్రమాదవశాత్తు తగిలి తీవ్ర గాయం అయి 8 కుట్లు పడింది, ఇవన్నీ ప్రమాదాలు జరుగుతున్న సింగరేణి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు, వారు నిర్లక్ష్యం వహించడంతోనే సీఐ ఎస్ఎఫ్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి మృతి చెందినట్లు మండల ప్రజలు మొత్తం మాట్లాడుకుంటున్నారు,వరుస ప్రమాదాలు జరిగినా కానీ అధికారులు స్పందించకపోవడం సరియైన పద్ధతి కాదని సింగరేణి సిఎండికి ఫిర్యాదు చేయాలని పలు యూనియన్లు సిద్ధమవుతున్నారు. ఇప్పటికైనా కార్మికులకు భద్రత ఉంటుందో లేదో వేచి చూడాలి.

## అక్టోబర్ 3వ తేదీని దసరా పండుగ పిహెచ్‌డిగా మార్చాలని గుర్తింపు కార్మిక సంఘం, ఏఐటియుసి నాయకులు

శ్రీరాంపూర్ ఏరియ అన్ని గనులపై వినతి పత్రాల సమర్పణ







**మంచిర్యాల, 29, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** అక్టోబర్ 2 గాంధీ జయంతిన వచ్చిన దసరా పండుగను అక్టోబర్ 3వ కి పిహెచ్‌డి గా మార్చాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో అన్ని గనులపై మెమోరండాల సమర్పణ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్‌లోని అన్ని గనులు, డిపార్ట్మెంట్‌లలో సోమవారం యాజమాన్యానికి వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సంద ర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య , ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదాలు మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే దసరా పండుగ జాతిపిత మహాత్ముడైన గాంధీ జయంతి అక్టోబర్ 2న రావడం, దసరా పండుగను అత్యంత వైభవంగా సింగరేణి ఉద్యోగులు జరుపుకొనుటకు ఇబ్బందిగా మారిందన్నారు. పండుగ రోజు గనులపై మేకలతో మైసమ్మ పూజలు చేస్తూ వార్షిక సంవత్సరం నిర్దేశించిన లక్ష సాధనలో కార్మికులకు ఎటువంటి ప్రమా దాలు జరగరా దని భావోద్వేగంతో భక్తి పారవర్షంతో అమ్మవారిని పూజిస్తారని తెలిపారు. పూజకు సంబంధించిన అవసరమైన ప్రధాన వనరులు అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి కారణంగా నిషేధించబడినవని, అందువల్ల ఉద్యోగుల కోరికలను మన్నించి యాజ మాన్యం వెంటనే కార్మికుల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని అక్టోబర్ 2 న వచ్చిన దసరా పండుగను అక్టోబర్ 3 కు మార్చాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం గా ఇదివరకే యాజమాన్యానికి కార్మికుల మనోభావాలను భక్తి,పారవశాలను దృష్టిలో పెట్టుకొని లిఖితపూర్వకంగా ఇవ్వడం జరిగిందని, దసరా పండుగ సమీపిస్తున్న వేళ మరొకసారి ఉద్యోగుల మనోభావాలను, దసరా పై ఉద్యోగులకు ఉన్న మక్కువను దృష్టిలో ఉంచుకొని అక్టోబర్ 2న వచ్చిన దసరా పండుగను అక్టోబర్ 3 కు మార్చాలని కోరారు. యాజమాన్యం ఉద్యోగులకు ఇచ్చిన నిర్దేశిత లక్ష్యాలను గత దశాబ్దా కాలం నుంచి ఏనాడు ఏమరపాటు లేకుండా, నిర్లక్ష్యం చేయకుండా ఉత్పత్తి లక్ష్యాలను తీసుకువస్తున్నారని, ఈ సంవత్సరం కూడా నిర్దేశిత లక్ష్యాలను సాధించదానికి ఉద్యోగులంతా కంకణ బద్ధులై ఉన్నారని అన్నారు. ఇప్పటికే కోల్ ఇండియాలో బొగ్గు సంస్థలు దసరా తేదీని మార్చడానికి నిర్ణయం తీసుకున్నారని, కాబట్టి వెంటనే సింగరేణి యాజమాన్యం కూడా దసరా పండుగ పిహెచ్డిని అక్టోబర్ 3వ కు మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, జిఎం చర్చల ప్రతినిధులు రాచర్ల చంద్రమోహన్, ప్రసాద్ రెడ్డి, సంపత్, బద్రి బుచ్చయ్య, ఫిట్ కార్యద ర్శులు దాడి రాజయ్య, మురళి చౌదరి, గుడిగంటి నర్సింగ్ రావు, మారుపెల్లి సారయ్య, నవీన్ రెడ్డి, మోతే లచ్చన్న, కుమారస్వామి, ఆడెపు మల్లికార్జున్, ఎడ్ల సమ్మయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌కు "బహిరంగ లేఖ"

– బీసీల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలి – మంచిర్యాల జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి



**మంచిర్యాల, 29, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** బీసీల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కొరుతూ, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు సోమవారం మంచిర్యాల జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు "బహిరంగ లేఖ"రాశారు . బీసీ ఫెడరేషన్లకు పాలక మండలి ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని, నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలన్నారు . ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జనాభా ప్రతిపాదికన బడ్జెట్ కేటాయించాలని, కాంట్రాక్ట్ పారిశ్రామిక రంగంలో 50% రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ ఒక్కొక్క కార్పొరేషన్‌కు 2 వేల కోట్ల నిధులు విడుదల చేయాలని, స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఏ,బి,సి,డి గ్రూపులుగా వర్గీకరించాలన్నారు. ఎం,బి,సీ కార్పొరేషన్‌కు చైర్మన్ నియమించి 5 వేల కోట్లతో బడ్జెట్ కేటాయించాలని, సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, బీసీల కొరకు విడుదల చేసిన బడ్జెట్‌ను పూర్తిగా వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో అనేక సంఘాలుగా మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఉద్యమాలను నడుస్తున్నప్పటికీ, ఈ ప్రభుత్వం ఏ ఒక్క డిమాండ్ ను పరిష్కరించిన పాపాన పోలేదని, బీసీ కమిషన్ చైర్మన్‌గా బిసి ల డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తు బహిరంగ లేఖ రాసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,సీనియర్ న్యాయవాది కర్రే లచ్చన్న,బిసి నాయకులు శాఖపూరి భీమ్సేన్, గజ్జల్లి వెంకన్న, అశోక్ వేముల, చెలిమెల అంజయ్య, ఆరెంధుల రాజేశంలు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావుని కలిసిన యాకర్ పల్లి గ్రామ ప్రజలు



**సారంగాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజాజోతి) :** సారంగాపూర్ మండలం యాకర్ పల్లి వంజర్ గ్రామ ప్రజలు జిల్లా కేంద్రంలోని డిసిసి క్యాంప్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, యాకర్ పల్లి నుండి వంజర్ గ్రామాన్ని కలుపుతూ స్వర్ణ వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. వర్షాకాలంలో వాగు దాటడం కష్టసాధ్యమై గ్రామ ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 400 ఎకరాలకు పైగా ఉన్న వ్యవసాయ భూములకు రాకపోకలు నిలిచిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రతిసంవత్సరం శ్రీ మహా పోచమ్మ దేవాలయ గంగనీల్ల జాతరలో భాగంగా అమ్మవారి ఆభరణాలను శుద్ధి చేయడానికి సంఖ్వి గ్రామానికి తీసుకెళ్లడం కోసం వాగు దాటాల్సి వస్తుందని, వంతెన ఉంటే ఈ ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు సానుకూలంగా స్పందించి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో చర్చించి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని, వీలైనంత త్వరగా వంతేనా నిర్మించి గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, సారంగాపూర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దశరత్ రాజేశ్వర్, నాయకులు సత్యపాల్ రెడ్డి, యువ నాయకులు వడ్ల కొండ నవీన్, మల్లేష్,జంగిటి సందీప్, రాజేశ్వర్ రెడ్డి, మధాస్తు రాజేశ్వర్, గజేందర్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గాదేవికి కుంకుమ పూజలు..



**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గత 26 సంవత్సరాలుగా దర్గాశరన్నవ రాత్రి ఉత్సవములు నిర్విఘ్నంగా కొన సాగుతున్నాయి ఈ సంవత్సరం శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా 8వ రోజు సోమవారం అమ్మవారిని సరస్వతీ మాత అలంకరణలో అమ్మవారి అలంకరించి దుర్గాదేవి మండపం వద్ద అర్చకులు ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు మండపం వద్ద శ్రీకాంత్ ఆర్కెస్ట్రా బృందం వారిచే భక్తి కీర్తనలతో అలరించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దుర్గాదేవి కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గంజాయి అక్రమ సాగు సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**బోథ్, సెప్టెంబర్, 29 (ప్రజాజ్యోతి) :** గంజాయిని అక్రమంగా సాగు సరఫరా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లుగా సిఐ ఏ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం బోథ్ మం డలంలోని సాంగ్వి గ్రామపంచాయతీ పరిధి లోని దెమ్మే గ్రామానికి చెందిన సంబల్ ఈశ్వర్ సింగ్ గంజాయి సాగు తో పాటుగా రవాణా చేస్తున్నట్లుగా తెలిపారు. సోమవారం పోలీసులు వాహనతనిఖీలు చేస్తున్న క్రమంలో మోటర్ సైకిల్‌పై గంజాయితరలిస్తూ పట్టు బడ్డట్లుగా పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 12 వేల వరకు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లుగా పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గంజాయి లాంటి పంటలను ఎవరు సాగు చేయవద్దని సూచించారు. ఇటువంటి పంటల సాగుతో సమాజానికి సమస్యగా పరిణమించుతుందని తెలిపారు. ఎవరైనా గంజాయి సాగు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ సాయి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ముగిసిన శ్రీ మహా పోచమ్మ అమ్మవారి జాతర



**సారంగాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజాజోతి) :** అడేల్లి పోచమ్మ దేవ స్థానంలో ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే శ్రీ మహా పోచమ్మ అమ్మవారి గంగానీళ్ల జాతర ఈసారి కూడా రెండు రోజుల పాటు భక్తిశ్రద్ధ లతో ఘనంగా జరిగింది. ఏ విధమైన అప్రతికూల సంఘటనలు జరగ కుండా జాతర విజయవంతంగా ముగిసినందుకు ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. జాతర విజయవంతానికి సహకరించిన దశర్మకర్త మండలి సభ్యులు, భక్తులు, దాతలు, ప్రజాప్రతి నిధులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, అలాగే పోలీస్, రెవిన్యూ, మత్స్యకార, పంచాయతీ రాజ్, ఆరోగ్య, విద్యుత్ శాఖల సిబ్బందికి ఆలయ నిర్వాహకులు రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయుల సహకారం ఉందని తెలిపారు.

## పవర్ లిఫ్ట్‌లో బంగారు పథకాన్ని సాధించిన రాసపల్లి దివ్యకు సన్మానం



**మంచిర్యాల, 29, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి కోల్ మైన్స్ ఆధ్వర్యంలో భూపాల్ పల్లి నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ లో మంచిర్యాల డివిజన్ శ్రీరాంపూర్ ఏరియాలో జిఎం ఆఫీస్ పర్సనల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న రాసపల్లి దివ్య 58 వెయిట్, 250 కేజీల పవర్ లిఫ్ట్ చేసి బం గారు పథకాన్ని సాధించింది. ఈ సందర్భంగా డిసెంబర్ కోల్ ఇండి యాలో నాగపూర్‌లో జరిగే పవర్ లిఫ్టింగ్ పాల్గొననున్నది. ఈ సందర్భంగా దివ్యని బి స్ట్రాంగ్ జిమ్ నిర్వాహకులు గోదారి శ్రీనాథ్ ఆధ్వర్యంలో మంచిర్యాల మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శుద్దమల్ల హరికృష్ణ, జిమ్ సభ్యులు గోదార రవి, సుంచు లక్ష్మి, ప్రసాద్ తదితరులు సన్మానించారు.

## శ్రీ సరస్వతి దేవి అలంకారంలో వాసవి మాత



**మల్దకల్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా నవరాత్రి ఉత్సవాలు 8వ,రోజు వైభవంగా జరుగుతున్నాయి.మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం అమ్మవారిని శ్రీ సరస్వతిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్,రవి,చైతన్య, ప్రద్యుమ్నులు విశేష పూజలు,హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన,మంగళ హారతులు చేశారు.సోమవారం పూజా దాతలు పలువురు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు, పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో
## సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు




**మల్దకల్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 8వ,రోజు వైభవంగా జరుగుతున్నాయి.మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో సోమవారం అమ్మవారిని శ్రీ సరస్వతిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు శ్రావణ్ విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన, మంగళ హారతులు చేశారు.సోమవారం పూజా దాతలు దామ మనోరమ,భీమరాయుడు దంపతులు పూజలు నిర్వహించారు.పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు.అమ్మవారికి ఒడిబియ్యం పోసి,చీర,సారె సమర్పించారు. సాయంత్రం దేవాలయంలో పద్మశాలి మహిళామణులచే సామూహిక కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో పాల్గొని భక్తి గీతాలు, కోలాటాలు, నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మశాలి మహిళామణులు, పిల్లలు,పెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుపై మొసలి కలకలం

– భయభ్రాంతులకు గురైన రైతులు బాటసారులు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం పసుపుల,చిట్యాల గ్రామాల మధ్య తెల్లవారుజామున ప్రధాన రహదారిపై మొసలి రావడంతో రైతులు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఎగువ కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానది ఉదృతంగా ప్రవహిస్తున్నందున నది పరివాహక గ్రామాలైన పసుపుల, చిట్యాల గ్రామాలలోకి మొసల్లు వస్తుండడంతో పంట పొలాలకు గ్రామాలకు వెళ్లే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అత్యవసర పరిస్థితిలో పంట పొలాలకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

### అలంపూర్‌లో పద్మశాలీయుల ఆధ్వర్యంలో
## నిత్యాన్నదాన సత్రం ఏర్పాటుకు స్థలం కోసం మంత్రికి వినతి






**గద్వాల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అలంపూర్ క్షేత్రం లో శ్రీ శ్రీ శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి వార్లను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ,చేనేత జౌళి శాఖ కమీషనర్ శైలజా రామయ్యార్,గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరితా తిరుపతయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు పులిపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో అలంపూర్ పద్మశాలి సంఘం పెద్దలు కలిసి మంత్రి వర్యులకు పద్మశాలి నిత్యాన్నదాన సత్రం ఏర్పాటు చేయుట స్థలము కేటాయించుటకు గురించి వినతి పత్రాన్ని సమర్పించారు. వీరి వెంట పల్లె శ్రీనివాసులు,గడ్డం నాగన్న,గుర్రం వెంకటేశ్వర్లు,కస్తూరి సర్వేశ్వర్, పగుడాకుల నారాయణ,బుదార్పు భాస్కర్,కాడిగి రాము,కాడిగి శశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. దేవస్థానము చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి,దేవాదాయ శాఖ అధికారి రాజేశ్వర్ లు సహకారం అందించారు.

### ఆరోగ్య కేంద్ర పరిసరాలను
## శుభ్రంగా ఉంచుకోవాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్29:** ఆరోగ్య కేంద్రం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో గల అర్బన్ హెల్త్ సెంటర్ (పట్టణ ఆరోగ్య కేంద్రం) ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్ లోని అన్ని గదులను పరిశీలించారు.అవసరమైన మందులు అందుబాటు లో ఉన్నాయా ? లేదా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సెంటర్ కు వచ్చిన పలువురు రోగులతోమాట్లాడి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. ఆస్పత్రి పరిసరాలను చూసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని,అలాగే ఆస్పత్రి లోని అన్ని గదుల కిటికీలకు జాలి తెర ఏర్పాటు చేయించాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ హెల్త్ సెంటర్ లో రక్త పరీక్ష చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ నరసింహారావు సగరీ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అవతారంలో వాసవి మాత




**దేవరకద్ర సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు అయిన సోమవారం వాసవి మాత సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### బాధితుడి
## కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**అడ్డాకుల. సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన హరిజన్‌హో పెద్దింటి చంద్రన్నహో అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మున్నూరు గ్రామష్ మృతుని కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ మాజీ మెంబర్‌హరిజన్ రామకృష్ణ,హోజర్ రవన్న, హరిజన్ వెంకటయ్య, బొంబాయి బుచ్చయ్య, మాసన్న,హోతిమ్మన్న, కుల పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

### గ్రామపంచాయతీ
## సిబ్బందికి నూతన వస్త్రాల పంపిణీ

**అడ్డాకుల. సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి)** దసరా పండుగను పురస్కరించుకొని అడ్డాకుల మండలం కందూరు మాజీ సర్పంచు ఉప్పల రమేష్, బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి ఉప్పల రమేష్, కందూరు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను సోమవారం అందజేశారు.హోమా తల్లిదండ్రులైన కీర్తిశేషులు ఉప్పల హనుమయ్య, కీర్తిశేషులు ఉప్పల పుష్పమ్మ జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరము పారిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాలను ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని రమేష్ తెలిపారు. అనంతరం కార్మికులను షాలువాతో ఘనంగా సన్మానించారు.

# శిథిలావస్థకు చేరిన పాత నీళ్ళట్యాంక్

- పాత నీళ్ల ట్యాంక్ నిర్మాణం చేసి సుమారు 45 సంవత్సరాలు కావస్తుంది
- ట్యాంకు పిల్లర్లు పూర్తిగా పెచ్చులు ఊడిపోయి ఇనుప చువ్వలతో తేలి దర్శనం
- శిథిలావస్థకు చేరిన చూసి చూడనట్టుగా సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారు
- ప్రమాదం పొంచి ఉందని తెలిసి కూడా శిథిలావస్థకు చేరిన అలాగే ట్యాంక్‌కు అధికారులు నీళ్ళు నింపి కాలనీలకు నీళ్లు సరఫరా
- ప్రజలు ఎల్లప్పుడు ట్యాంక్ పక్కన నుండి తిరుగుతూ ట్యాంక్ ఎప్పుడు కులుతుందోనని భయాందోళనతో కాలనీవాసులు
- కాలనీవాసులు కళాశాల పాఠశాల సిబ్బంది




**దామరగిద్ద సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండల కేంద్రంలోని ఈద్దేశ్వరి నగర్ కాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన పాత నీళ్ళట్యాంకు శిథిలావస్థకు చేరిందని ఈద్దేశ్వరి నగర్ కాలనీవాసులు కళాశాల పాఠశాల సిబ్బంది సోమవారం ప్రజాజ్యోతి దినపత్రికకు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనిలో పాత నీళ్ల ట్యాంక్ నిర్మాణం చేసి సుమారు 45 సంవత్సరాలు కావస్తుందని అన్నారు. పంచాయతీ అధికారులు పాత ట్యాంకు ద్వారా గత 40 సంవత్సరాలుగా గ్రామంలోని అన్ని కాలనీలకు ఈ ట్యాంక్ నుండి నీళ్లను సరఫరా చేసే వారని తెలిపారు. ప్రస్తుతం పాత నీళ్ళ ట్యాంకు కింది భాగంలో ఉన్న పిల్లర్లు పూర్తిగా పెచ్చులు ఊడిపోయి ఇనుప చువ్వలు తేలి దర్శనమిస్తున్న శిథిలావస్థకు చేరిన చూసి చూడనట్టుగా సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రమాదం పొంచి ఉందని తెలిసి కూడా శిథిలావస్థకు చేరిన అలాగే ట్యాంక్ కు అధికారులు నీళ్ళు నింపి కాలనీలకు సరఫరా చేస్తున్నారని కాలనీ వాసులు మండ్డిపడుతున్నారు. నీళ్ళట్యాంకు చుట్టూ పరిసరాలలో అపరిశుభ్రతతో నిండిపోయి చెట్లు మొలచి పాడుబడిన ట్యాంకుగా మారిందన్నారు. నీళ్ళ ట్యాంక్ పక్కనే ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కాలనీలోని వాసులు పొలాలకు వెళ్ళే ప్రజలు ఎల్లప్పుడు ట్యాంక్ పక్కన నుండి తిరుగుతూ ట్యాంక్ ఎప్పుడు కులుతుందోనని భయాందోళనతో బిక్కుబిక్కుమని కాలం గడుపుతున్నమని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీళ్ళ ట్యాంకు కూలిపోయి ప్రమాదం జరగకముందే ఉన్నత అధికారులు స్పందించి నీళ్ళ ట్యాంకు నుండి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కళాశాల సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు ప్రజలు కోరారు.

## మోగిన ఎన్నికల నగారా..

అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

**దేవరకద్ర సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జడ్పిటిసి ఎంపిపి ఎన్నికల సంబంధించి ఎన్నికల సంఘము సోమవారము షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది. ఎన్నికల నగారా మోగడంతో ఎన్నికల కోడ్ కూడా అమలులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎన్నికల సందర్భంగా ఎక్కడ కూడా పార్టీలకు సంబంధించిన గుర్తులు గాని విగ్రహాలు గాని సిబ్బంది వారు వాటికి ముసుగులు వేయాలని అధికారులు సూచించారు. ప్రజా ప్రతినిధులు కూడా ఎటువంటి హామీలు ఇవ్వాలని అధికారులు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో గ్రామాలలో ఎన్నికల వేడి మరింత పెరిగింది. జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల కై ఇరు పార్టీల నాయకులు అభ్యర్థుల కోసం పోటా పోటీ పడుతున్నారు. మొత్తం మీద ఎట్టకేలకు ఎన్నికల సమయం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో వచ్చే నెలలో రెండు విడతలవారీగా ఎన్నికలు జరుగుతున్నట్లు అధికారులు చెప్పారు. ఎన్నికల సంబంధించి అన్ని ఏర్పాట్లు కూడా పోలింగ్ స్టేషన్ కూడా ఏర్పాట్లు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.

### దేవరకద్ర మండలంలో
## ఎంపీటీసీ అభ్యర్థుల రిజర్వేషన్ విడుదల

**దేవరకద్ర, సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** వచ్చే నెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అధికారులు దేవరకద్ర మండలం కు సంబంధించి ఎంపిటిసి అభ్యర్థుల రిజర్వేషన్లను ఖరారు చేశారు. అడవి అజి లాపురం గ్రామంలో జనరల్ మహిళా, చిన్న రాజమూరు గ్రామంలో బీసీ జనరల్, నాగారం గ్రామంలో ఎస్సీ జనరల్, గద్దె గూడెం గ్రామంలో జనరల్, గూర కొండ గ్రామంలో జనరల్, గోపనపల్లి గ్రామంలో బిసి మహిళ, డోకుర్ గ్రామంలో బీసీ మహిళ, జీనుగురాల గ్రామంలో జనరల్ మహిళ, లక్ష్మీ పల్లి గ్రామంలో బీసీ జనరల్, ఇవి ఖరారు చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు సోమవారము విలేకరులకు తెలిపారు.

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో
## 12 ఫిర్యాదులు స్వీకరణ: జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



**గద్వాల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 12 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఒతద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.సోమవారం వచ్చిన పిర్యాదుల లోగొడవలకు సంబంధించి 03, వేధింపులకు సంబందించి 02,భూ వివాదాలకు సంబంధించి-03,ఇతర అంశాలకు సంబంధించి 04 ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గద్వాల్ డీఎస్పీ వై.మొగిలయ్య కూడా పాల్గొన్నారు.


## సరస్వతి దేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనం



**కొల్లాపూర్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండల కేంద్రంలో మహబూబ్ ఫంక్షన్ హాల్ పక్కల షమీ వృక్షం మండపం దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు అయిన సోమవారం సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వ హించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. భక్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బెదిరించిన వ్యక్తులపై చర్య తీసుకోవాలి

– మీడియా సమావేశంలో మాట్లాడినబిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రజాజ్యోతి సెప్టెంబర్29:** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో రమేష్ నాయక్ అనే వ్యక్తి ఆదివారం రోజు సూసైడ్ నోట్ రాసి అదృషమయ్యాడు.అప్పు ఇచ్చిన వ్యక్తులు తనపై మానసిక ఒత్తులు తీసుకొొచ్చి వివిధ అంశాలకు గురి చేస్తున్నారని అదేవిధంగా మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటానని 17 పేజీల మరణవగ్మూలం రాసి కనిపించకుండా పోయిన అంశం సోషల్ మీడియాలో హల్చల్ గా కొనసాగింది. ఒక సాధారణ వ్యక్తి ఆత్మహత్య చేసుకునే విధంగా ఒత్తిడిలు తీసుకువచ్చిన తాజుద్దీన్ మరియు యాసిన్ అనే వ్యక్తుల పై ఇప్పటికి పోలీసులు కేసు నమోదు చేయకపోవడం చర్చనీయాంశంగా ఉందని బిజెపి మండల అధ్యక్షుడు భవాని శంకర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ దుర్ఘటనకు కారణమైన వ్యక్తులపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రజా బద్దంగా పోరాడటం జరుగుతుందా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి సాయిలు, ఉపాధ్యక్షులు డి కె భరత్, కృష్ణ, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

### మహా సరస్వతి దేవి అవతారంలో
## భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

**దేవరకద్ర సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్థానిక శివాలయంలో నిర్వహించిన అమ్మవారిని అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో పూలతో అలంకరించారు. మహిళలు భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజ చేశారు. తదుపరి మహిళలు అమ్మవారి విగ్రహం ముందు కుంకుమార్చన కార్యక్రమాలు చేశారు. అనంతరము బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాలలో కుడా చైర్మన్ ఇనగాల




హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి) : హనుమకొండ ఎస్‌జిఎఫ్ఐ సెక్రెటరీ వి.ప్రశాంత్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి హనుమకొండ జిల్లాలో వచ్చే నెలలో నిర్వహించబోయే జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడలకు సహాయ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా క్రీడలకు తన యొక్క సహాయ సహకారాలు అందిస్తానని, క్రీడలను విజయవంతం చేయుటలో తన వంతు కృషి చేస్తానని కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిపేట హనుమకొండ అధ్యక్షులు ఎస్.పార్థసారధి ప్రధాన కార్యదర్శి కే.మల్లారెడ్డి, రాష్ట్ర బాధ్యులు బి.సుధాకర్, జిల్లా బాధ్యులు ఆర్ సుభాష్ కుమార్, ఎం.సురేష్, బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు హెచ్ శ్రీకాంత్, బి.సతీష్, కె.వేణు, సిహెచ్. జీవన్ పాల్గొన్నారు. ఆత్మకూరు పీఏసిఎస్ ఛైర్మన్ జనగాం ప్రభాకర్ రోహిణి హాస్పిటల్‌లో మరియు ఆగ్రహంప్పాడు జాతర ఛైర్మన్ శీలం రమేష్ శ్రీనివాస పినాకిల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని తెలిసి హాస్పిటల్స్ వెళ్లి వారి ఆరోగ్యం గురించి వైద్యులతో మాట్లాడి తెలుసుకొన్నారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు ధైర్యాన్ని నింపి అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు.

## సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు




పరకాల, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి) : పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మణిదీప్ శర్మ ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించడం జరిగింది. కట్కూరి దివ్య-రాజ్ కుమార్ సహకారంతో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల ప్రముఖ వైద్యులు పోతాని రాజేశ్వర ప్రసాద్, కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గందె వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, కాచం గురు ప్రసాద్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాక వాసికి స్టేట్ బెస్ట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు




శాయంపేట సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కందగట్ల గణేష్ కి జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ, హైదరాబాద్ వారు ప్రకటించిన రాష్ట్ర ఉత్తమ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డును సోమవారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో సీఈవో అనీష్ ఆంటోనీ చేతుల మీదుగా అందుకున్నారు. గణేష్ జనగాం జిల్లా, రఘునాథపల్లి మండలం, వెల్ది ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నట్లు తెలియజేశారు. తను మొదట ప్రైవేట్ అధ్యాపకునిగా 2014 లో ప్రభుత్వ సర్వీసులోకి వచ్చినట్లు చెప్పారు. ఉపాధ్యాయుడు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు నేర్పాలన్నారు. ఉపాధ్యాయుడు తన సబ్జెక్టును ప్రేమతో విద్యార్థులకు బోధిస్తే వారు కూడా అంతే ప్రేమతో సబ్జెక్టును నేర్చుకుంటారని అన్నారు. అవార్డుని తన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, సహాధ్యాపకులకు మరియు విద్యార్థులకి అంకితమిస్తున్నానన్నారు.

## పోయిరావమ్మ గౌరమ్మ పోయిరా

- కన్నుల పండువగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- ఘనంగా ముగిసిన బతుకమ్మ సంబరాలు





భీమదేవరపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) : సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం కన్నుల పండువగా సాగాయి. తెలంగాణ మహిళ లకు అత్యంత ప్రీతి పాత్రమైన బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మ వేడుకలతో ఘనంగా ముగిశాయి. బతుకమ్మలు మహిళలు, యువతులు, పిల్లలతో పూలవనంగా మారింది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకతగా నిలిచే బతుకమ్మ వేడుకను సాంప్రదాయాలను ముందు తరాలకు అందిస్తూ మండలంలోని మహిళలు గత ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలతో ఘనంగా ప్రారంభించి, తొమ్మిది రోజులు సాంప్రదాయబద్ధంగా కొనసాగించారు. ఈ బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజులు ఘనంగా కొనసాగి సద్దుల బతుకమ్మతో సోమవారం వేడుకలను ముగిసాయి. మండలంలో కొత్తకొండ, వీరభద్ర స్వామి దేవస్థానం, ముల్కనూర్, చంటయ్యపల్లి, మల్లారం, వంగర, గట్ల నర్సింగాపూర్ తదితర గ్రామాలలో ప్రధాన కూడళ్లలో బతుకమ్మ పాటలతో, కోలాటం ఆటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముల్కనూర్ ఎస్ఐ రాజు, వంగర ఎస్సై దివ్య పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు చేపట్టారు. ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ వేడుకలకు విద్యుత్ దీపాల అలంకరణలతో ఏర్పాటు చేశారు.

# భద్రకాళి అమ్మవారికి ఉదయం భద్రపీఠ సేవ

శరన్నవరాత్ర మహోత్సవములు ఎనిమిదవరోజు సరస్వతిదేవి అలంకరణ





హన్మకొండ 29 సెప్టెంబర్ ప్రజాజ్యోతి : వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవములు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఎనిమిదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం గంటలు 04-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మవారిని సరస్వతీమాతగా అలంకరించడానికి ఆంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని సరస్వతీమాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు. అమ్మవారు సాధకుడి బుద్దిలోకి ప్రవేశిస్తుంది. సరస్వతీ మాతగా అలంకరింపబడిన అమ్మవారి దర్శనం వల్ల సాధకుడికి సకల విద్యలు సమకూరుతాయని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు అమ్మవారికి ఉదయం భద్రపీఠ సేవ సాయంకాలం అశ్వవాహన సేవ నిర్వహించారు. రేపు భద్రకాళి అమ్మవారి జాన్మోత్సవం. దుర్గ భద్రకాళిగా కోటి యోగిని గణములతో ప్రాదుర్భావం చెందిన రోజు. బతుకమ్మ కూడా దుర్గాష్టామినాడే జన్మించిందని ఆనాడే చద్దులు చేయడమనేది తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. సోమవారం కార్యక్రమాలకు సందెపూడి రవిశంకర్ మానస దంపతులు ముప్పిడి సుధీర్ రెడ్డి అర్పిత దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉబయ దాతలకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. భద్రకాళి దేవస్థానం, వరంగల్ రామల సునీత, కార్యనిర్వాహణాధికారి,సహాయ కమిషనర్ తెలియ చేశారు.

## జిలుగుల గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్న గ్రామ మహిళలు



ఎల్కతుర్తి సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) : ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు గుమికూడి పూలతో బతుకమ్మలను పేర్చి ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ మంతా పూల వనంలా మారి అల్లరిముద్దుగా కనిపించింది. మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మలను ఆటపాటలతో పాడుతూ, నృత్యాలతో ఆరాధించారు. తొలిరోజు భాద్రపద బహుళ అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మను పేర్చి గౌరమ్మకు నైవేద్యాలు సమర్పించారు. తొమ్మిది రోజుల పాటు పల్లెలు, పట్టణాలు పూలతో కళకళలాడుతూ ఈ పండుగ ప్రత్యేకతను చాటాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మగా మహిళలు గౌరమ్మను పూజించి, ఊరి చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం పుణ్యస్త్రీలు ఒకరికి ఒకరు పసుపు కుంకుమలు ఇచ్చి మాంగల్య గౌరీగా భావించి ఆరాధించారు.గ్రామ మహిళలు మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ సమిష్టి తత్వాన్ని, ఐక్యతను, సాంప్రదాయ సౌందర్యాన్ని చాటి చెప్పే పండుగ అని, ప్రకృతిలో పూల ప్రాధాన్యాన్ని, ముత్తయిదు తనానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవం విశిష్టమైనదని తెలిపారు. మొత్తంగా, జిలుగుల గ్రామంలో జరిగిన ఈ బతుకమ్మ సంబరాలు పల్లె వాతావరణానికి అందాన్ని, భక్తికి, ఆనందానికి ప్రతీకగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయ పెల్లి దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదానం

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి - దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు




రాయపర్తి సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లారాయపర్తి మండలంలోని తిరుమలయ్యపల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయంలో అర్చకులు, పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల అభ్యున్నతి, ఆరోగ్యం, శాంతి, సంపదల కోసం ప్రార్థించారు. తరువాత గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. భక్తులందరికీ అన్నప్రసాదాలు పంపిణీ చేస్తూ ఈ మహాన్నదానం కార్యక్రమం నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నవరాత్రి పర్వదినాలు మనకు ధైర్యం, శక్తి, సమైక్యతను ప్రసాదించే శుభదినాలు అని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ కలిసి ఈ ఉత్సవాలను జరుపుకోవడం మన సాంప్రదాయాల సౌందర్యమని అన్నారు. పండుగల ద్వారా ప్రజల మధ్య ఐక్యత, స్నేహభావం మరింతగా పెరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. మండల పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల నాయకులు కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, ముద్ర పోయిన వెంకన్న, మాచర్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం


పరపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి : రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారము స్వచ్ఛందంగా సేవ దృక్పథంతో, నిరుపేద కుటుంబానికి అండగా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్' చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా ఎస్ గ్రామానికి చెందినబానోత్ అన్సీతా మరియు బానోత్ బాలు నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హన్మకొండ గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న సందర్భంగా, వారిని హాస్పిటల్ లో పరామర్శించి, ఎస్సార్ అర్ ఫౌండేషన్" ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు

**పరుపటి శ్రీనివాస్ రెడ్డి :** ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ ముఖ్య నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, స్థానిక మాజీ సర్పంచ్ బానోత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్‌లో సద్దుల బతుకమ్మ సంబరాలు



చెన్నారావుపేట సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) : చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు విశేష స్థానం ఉంది. తొమ్మిది రోజుల పాటు రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి.. మహిళలు ఆనందోత్స వాల మధ్య పూజించి, ఆఖరి రోజున సద్దుల బతుకమ్మగా నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ భార్య మల్లాడి విజయ రజిత మల్లాడి సులోచన పెంతల కళావతి అమ్మ వినోద అన్నా శాంత అన్న అనిత పల్లకొండ లక్ష్మి అన్న హైమ అమ్మ యశోద బుర్రి ఉమా అమ్మ అరుణ అమ్మ లలిత పోతరాజు లచ్చమ్మ కళ్యాణి నాంపల్లి రమ రజిత అమ్మ శాంతమ్మ మిల్కూరి ఉమా ముష్కు కోర మరాఠీ రజిత పల్లకొండ నాగమణి మేడిభాగ్య మల్ల కొండ లావణ్య సౌరపు వెంకన్న సౌరభ సూరయ్య దప్పు సప్పుడు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సరస్వతి మాతగా దర్శనమిచ్చిన అమ్మవారు



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు సోమవారం అమ్మ వారిని సరస్వతీమాతగా అలంకరించి అర్చించటం జరిగింది. మూల నక్షత్రం శ్రీ అమ్మవారి జన్మనక్షత్రం సోమవారం మహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతి గా శక్తి స్వరూపాలతో దుష్ట సంహారం చేసిన శ్రీదుర్గాదేవి కి శరన్నవరాత్రి ఉత్సవాలలో మూలనక్షత్రం రోజున వాగ్దేవతామూర్తి అయిన సరస్వతీ దేవి అవతారంలో అమ్మను సేవించటం జరిగింది. ఈ అమ్మను పూజించిన వారికి అజ్ఞానం తొలగి జ్ఞానజ్యోతి ని వెలిగించే జ్ఞానప్రదాయని, అందుకే పిల్లలకు ఈరోజు అర్చించిన వారికి విశేషమైన విద్య లభిస్తుందని పెద్దల మాటగా ఉంటుంది. నేటి అన్న ప్రసాదధాతగా మనీ జ్యూవెలర్స్ యజమాని రుద్రోజు ఆనందాచారి దంపతుల సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఇమ్మడి రాకేష్ యాదవ్,దొంతిరెడ్డి వాసు దేవరెడ్డి, నగరపు రమేష్, గుండెబోయిన రమేష్, కొత్త సురేందర్, గట్ల శ్రీనివాస్ రెడ్డి, అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, బాణాల రాజకుమార్, దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, దేవిరెడ్డి ఇంద్రసేనారెడ్డి, ఎల్కతుర్తి శివరాం, బండి రవీందర్, భోగి నేని వెంగల్ రావు, చింతల పూడి చిన్న కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నీట మునిగిన మిర్చి పంట

- ఉగ్రరూపం దాల్చిన గోదావరి - వందల ఎకరాల్లో పంట నష్టం
- పంట నష్టపరిహారం అందించాలని వేడ్కోలు



పలిమెల సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) : రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కొట్టిన వర్షాలకు గోదావరి నది నిండు కుండలా మారి ప్రవహించడంతో మండలంలోని పంకెన గ్రామానికి చెందిన రైతు దుర్గం బానయ్య రెండు ఎకరాల మిర్చి, మూడు ఎకరాల పత్తి పంట నీట మునిగి పోయింది. గోదావరి నది ఉధృతంగా ప్రవహించడం తో కాల్వల ద్వారా నీరు కమ్ముకస్తూ మండలంలోనీ గోదారి తీర ప్రాంత భూములలోని పంట నీట మునుగుతూ ఉండడంతో పంట భారీగా నష్టం జరగడం తో రైతుల ఆవేదన చెందుతున్నారు. పంకెన గ్రామానికి చెందిన దుర్గం బానయ్య అనే రైతు మాట్లాడుతూ పంట నష్టం జరగడంతో పెట్టిన పెట్టుబడి మొత్తం వృధా అయ్యిందని, అర్తి కొట్టు దగ్గర అప్పు తెచ్చి మరి మిర్చి, పత్తి పంట వేస్తే పూర్తిగా నష్టం వాటిల్లిందని కన్నీరు మున్నిరవుతూ తెలిపారు. దీనిపై తక్షణమే వ్యవసాయ అధికారులు స్పందించి పంట నష్టం పై ఆరా తీసి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేల చర్యలు తీసుకోవాలని రైతు దుర్గం బానయ్య ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

## సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు



కాళేశ్వరం, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి : పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ మహా సరస్వతి అమ్మవారి ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు తనకంటి పనింద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాసాలు చేపట్టారు చిన్నారులకు పలుకలు బలపాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, అర్చకులు వేద పండితులు గ్రామస్తులు భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

## బోనగిరి పురుషోత్తంను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొందూరు గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోనగిరి పురుషోత్తం ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి, మరియు ఏనాబోతుల ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోగా వారిని పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు



కాళేశ్వరం, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి : రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును సోమవారం నాడు మహాదేవపూర్ మం డల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. కాళేశ్వరం లో మైనార్టీ, గంగపుత్రులకు కిమ్యూనిటీ భవనం మంజూరు చేయాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి కమ్యూనిటీ భవనాలను మంజూరు చేస్తానాని హామీ ఇచ్చినట్లు లేతకారి రాజబాబు తెలిపారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టూరి నగేష్, యూత్ నాయకులు తునురి సంతోష్ వున్నారు.

## బోనగిరి పురుషోత్తంను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోనగిరి పురుషోత్తం ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి, మరియు ఏనాబోతుల ఉపేంద్ర ఇటీవల అనారోగ్యం తో చికిత్స తీసుకోగా వారిని పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఎన్నికల సందడి..

## స్థానిక ఎన్నికలకు రెడీ అవుతున్న నాయకులు

గుండాల సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):



బరిలో ఉండే అభ్యర్థులెవరో తేలనేలేదు. కానీ గుండాల మండలంలో స్థానిక ఎన్నికల వాతావరణం ఊపందుకుంటుంది. ఎక్కడికక్కడ స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ సందడి నెలకొన్నది. రేపోమాపో ఎన్నికలు జరుగబోతున్నాయా అనేలా పరిస్థితులు ప్రతిబింబిస్తున్నాయి. సాధారణంగా ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి పార్టీలకు మద్దతు లభిస్తుంటుంది. కానీ ఎన్నికల ప్రక్రియ తెరమీదకు రాకముందే నుండి ఇప్పటివరకు గుండాల మండలంలోని గ్రామాల్లో బరిలో ఉ ఒడే వారి మద్దతుకోసం గ్రామంలోని ముఖ్యమైన నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఆశావహులు విస్తృత సమావేశాలు జరుపుతున్నారు.టికెట్ కోసం నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో నువ్వా..? నేనా..? అనే పోటీ నెలకొంది.ఇక ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు పోటాపోటీగా నియోజకవర్గ నేతలను కలిసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గ నాయకుల మద్దతు కోసం ఆశావహులు ఎవరికివారు ప్రయత్నాలు సాగిస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీల గెలుపు కోసం శ్రమించిన నాయకులు పోటీకి ఆసక్తి చూపుతున్నారు.

### పెరుగుతున్న పోటీ..

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలలో ఆశావహులు ఇప్పటినుంచే తామంటే తాము బరిలో నిలుస్తున్నామంటూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటాపోటీగా ఆశావహులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎంత ఖర్చయినా భరిస్తూ పోటీలో నిలిచి గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వల్ప మెజారిటీతో ఓడిన అభ్యర్థులు సైతం ఈసారి కచ్చితంగా గెలిచి తీరుతామని ప్రణాళికలను సైతం రూపొందించుకుంటున్నారు. అందులో భాగంగా గ్రామ ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు మాటామంతీ కలుపుతున్నారు. ఈసారైనా గెలిపించాలంటూ వేడుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందడి గ్రామాల్లో నెలకొంది.

## సోషల్ మీడియా వేదికగా ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్న ఆశావహులు

గరిడేపల్లి, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):
ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది.గత రెండు,మూడు సంవత్సరాలుగా గ్రామాల్లో సర్పంచ్ లేకపోవడంతో పాలన కుంటుపట్టిం ది.దీంతోం సమాజం పట్ల అవగాహన కలిగిన కొంతమంది అభ్యర్థులు ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందా అని కళ్లలో వత్తులేసుకొని మరి చూశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు గాను జిఓ తీసుకొచ్చినప్పుడు సంతోషించిన ఆశావహుల కాస్తా ఆయా జిఓ మీద కొంతమంది వ్యక్తులు హైకోర్టు కి వెళ్లడంతో కోర్టు సైతం ఎన్నికలు అక్టోబర్ 6 వరకు ఆపాలని అనడంతో తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. నేడు రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల కొరకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఉండే ఆశావహులు సోషల్ మీడియా వేదికగా ఎన్నికల ప్రచారం ప్రారంభించి ప్రజలను ఆకట్టుకునేందుకు తమదైన శైలిలో వరాలు కురిపిస్తున్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం- పుస్తకాలు, పెన్నులు పంపిణీ

భూదన్ పోచంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)
పట్టణ కేంద్రంలోని అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సరస్వతీ మాత మూల నక్షత్రాన్ని



పురస్కరించుకొని విద్యా సరస్వతి అనుగ్రహ కటాక్షం అనే కార్యక్రమం శ్రీ మద్దెలమ్మ దేవాలయం, పద్మనగర్ దుర్గా మండపంలోని చిన్నారిలకి అక్షరాభ్యాసం మరియు పిల్లలకి పుస్తకాలు, పెన్నులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మద్దెలమ్మ దేవస్థానం అధ్యక్షులు సూరపల్లి రాము, అభినవ యూత్ అధ్యక్షులు జోగు రవీందర్, పుస్తకాల సంయుక్త ధాత రచ్చ రమేష్, యూత్ ప్రధాన కార్యదర్శి వేముల నరేష్, సహాయ కార్యదర్శి మహేశ్వరం ప్రసాద్, సాంస్కృతిక కార్యదర్శి బిజ్జ బాలకృష్ణ, వర్కాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ లో ఘనంగా 15 అడుగుల ఎత్తైన బతుకమ్మ

అనంతగిరి, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి:



మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో సీతయ్య నగర్ ఘనంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం బతుకమ్మ ఆఖరు రోజు సందర్భంగా నవ దుర్గా యూత్ ప్రెండ్స్ ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో 70క్వింటాలతో రకరకాల పూలతో 15 అడుగుల ఎత్తైన భారీ బతుకమ్మను సిద్ధం చేసి బతుకమ్మను ప్రతిష్టించి దుర్గా మాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆనంతరం గ్రామంలో ఆయా వీధుల గుండా బతుకమ్మ పాటలతో ఊరేగింపు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు.అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు.కోలాటాలు, బతుకమ్మ పాటలతో మార్మోగింది. ఆనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ ఫ్రెండ్స్ సభ్యులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గౌడ్స్ కు కేటాయించిన మద్యం దుకాణాల్లో ఇతరుల జోక్యం సాహించేది లేదు...!

– గౌడ సంఘం నాయకులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో రిజర్వేషన్ల ప్రాతిపదికన గౌడ్స్ కు కేటాయించిన మద్యం షాపులలో ఇతర కులాలు, ప్రాంతాల పెట్టుబడిదారులు జొరబడితే సహించేది లేదని గౌడ సంక్షేమ సంఘం నాయకులు హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని నిర్మాణంలో ఉన్న గౌడ సంక్షేమ భవనం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గుండు శ్రీరాములు గౌడ్ లు మాట్లాడుతూ వృత్తిపరంగా కల్లుగీత కార్మికులుగా ఉన్న తమ సంక్షేమం కోసం ప్రభుత్వం వైన్




షాపుల కేటాయింపులలో రిజర్వేషన్ అమలు చేస్తుందన్నారు. కానీ ఆర్థికంగా బలంగా లేని తమ నిస్సహాయ స్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది పెట్టుబడిదారులు గౌడ్ ను బినామీగా పెట్టి మద్యం షాపులు దక్కించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇకపై అలాంటి వ్యవహారాలు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో కొనసాగితే సహించేది లేదన్నారు. రిజర్వేషన్లలో గౌడ్స్ కు వచ్చిన మద్యం దుకాణాలు గౌడ్స్ కి చెందాలని ఆరు నెలలుగా కులాన్ని జాగృతం చేస్తూ, అవగాహన కల్పిస్తూ వస్తున్నామన్నారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న గౌడ కులస్తులకు మద్యం టెండర్ దక్కినట్లయితే గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దానిలో భాగస్వాములం అవుతామని, వచ్చిన లాభాలతో మిర్యాలగూడలో గౌడ కులస్తుల ఉపయోగం కోసం పెద్ద ఎత్తున చేపడుతున్న భవన నిర్మాణానికి, కుల సంక్షేమ సంఘానికి వినియోగించనున్నట్లు తెలిపారు.గౌడ్స్ కేటాయించిన మద్యం షాపులలో ఇతరులు జోక్యం చేసుకుంటే మాత్రం అడ్డుకుంటామని ఖరాకండిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు గుండు నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రాములు గౌడ్, చౌగాని వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్, పందిర్ల అంజయ్య గౌడ్, పెద్ది సైదులు గౌడ్, నర్సింగ్ బలరాం గౌడ్, బోడ పాండు గౌడ్, కొప్పు సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శబాస్ చందూ... ఆదర్శం నీ వితరణ...!

### వృద్ధులకు సొంత ఖర్చుతో ఇల్లు నిర్మించిన యువకుడు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29, ( ప్రజాజ్యోతి ):
ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో ఇల్లు







కాలిపోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డ వృద్ధ దంపతులకు ఆసరాగా నిలిచాడు ఆ యువకుడు. సొంత డబ్బుతో ఇంటిని నిర్మించి వారికి నిలువ నీడ కల్పించి అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు మిర్యాలగూడ మండలం సామగాని తండాకు చెందిన ధీరావత్ చందు నాయక్. అతని వితరణకు అబ్బురపడిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )ఆదివారం గృహప్రవేశాన్ని ప్రారంభించి వృద్ధులకు అందజేశారు. కొన్ని నెలల క్రితం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు కేతావత్ రాములు,కమిలి లకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి దగ్ధమైపోయింది. దీంతో వారు రోడ్డున పడ్డారు. గమనించిన చందు వారికి సొంత డబ్బుతో ఇంటిని నిర్మించాడు. గతంలో కూడా రైతుల కోసం గ్రామంలో రోడ్డు నిర్మాణం చేపట్టాడని, తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు బోరు వేయించాడని, గ్రామంలో ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతూ సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా చందును అభినందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేసే కార్యకర్తలు తమ పార్టీలో ఉన్నందుకు గర్వంగా ఉ ఒదన్నారు.ఇలాంటి వారిని యువత ఆదర్శంగా తీసుకోని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు. చందు మాట్లాడుతూ తమ నాయకుడు ఎమ్మెల్యే బిఎల్ఆర్ స్ఫూర్తితోనే తాను సామాజిక కార్యక్రమాలు చేస్తున్నానని, సేవా కార్యక్రమాలకు ఆయన ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

### అధ్యక్ష కార్యదర్శులుగా వేనే పల్లి శ్రీనివాసరావు, పందిరి రఘువరప్రసాద్ లు తిరిగి రెండోసారి ఎన్నిక

కోదాడ టౌన్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):
కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం సోమవారం







కోదాడ పబ్లిక్ ఆడిటోరియంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వేనేపల్లి శ్రీనివాస్ రావు, కార్యదర్శిగా వరప్రసాద్ లు తిరిగి రెండోసారి ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గంలో కోశాధికారిగా టి వీరబాబు అసోసియేట్ ప్రెసిడెంట్ గా వి జానయ్య, వైస్ ప్రెసిడెంట్ గా యజ్ దాని, భ్రమరాంబ, జాయింట్ సెక్రటరీగా భూపాల్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీగా హాజీ నాయక్, జిల్లా కౌన్సిలర్లుగా డి వెంకట్ రెడ్డి , శంభయ్య,తిరుపతమ్మ, పబ్లిసిటీ సెక్రటరీ గా బిక్షం లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి వ్యవహరించారు అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వేనపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరి సహకారంతో కోదాడ సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతా రామయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి, బొల్లు రాంబాబు, జిల్లా, రాష్ట్ర, మండల భాద్యులకు ధన్య వాదాలు తెలిపారు.

## మిర్యాలగూడలో అభివృద్ధి పనుల జాతర..!

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**93కోట్ల తో నీటిసరఫరా పనులు, 6800 కొత్త నల్లా కనెక్షన్ లు**

**171 కోట్ల తో 136 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం**

**93 కోట్లతో టాకా రోడ్డు వెడల్పు, సీసీ రోడ్ల నిర్మాణం**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29,( ప్రజాజ్యోతి ):
రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన మిర్యాలగూడ పట్టణం లో అభివృద్ధి పనులు ఒక్కసారిగా ఉ పందుకున్నాయి. సుమారు 391 కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ శంకుస్థాపన చేశారు. 171 కోట్ల రూపాయల



నిధులతో 136 కిలోమీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. టి యు ఎఫ్ ఐ డి సి ఫండ్స్ ద్వారా 93 కోట్లతో పట్టణంలోని టాకా రోడ్డు వెడల్పు పనులు చేపట్టడమే కాకుండా, నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు, 20 కోట్ల రూపాయల నిధులతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను నిర్మిస్తున్నామని పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే బిఎల్ఆర్ తెలిపారు. వీటితోపాటు 6.60 కోట్ల రూపాయల నిధులతో పట్టణంలో ప్రధాన చెరువులైన పందిర్లపల్లి చెరువు, చిన్న చెరువు ల మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు, 15వ ఆర్థిక సంఘం జనరల్ ఫండ్స్ కింద 6.80 కోట్ల రూపాయల నిధులతో పట్టణంలోని పలుచోట్ల నూతన డ్రైనేజీ కాలువల నిర్మాణం పనులు ఎమ్మెల్యే ప్రారంభించారు. 93 కోట్ల రూపాయల నిధులతో కొత్తగా మంచినీటి సరఫరా పనులు ప్రారంభించామని, దీని ద్వారా 6800 నూతన హౌస్ సర్వీస్ కనెక్షన్లు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతున్న నేపథ్యంలో ముందస్తుగానే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే బిఎల్ఆర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం మిర్యాలగూడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృతనిశ్చయం తో ముందుకు పోతున్నామన్నారు. తాను కొందరిలా మాటలు చెప్పేవాడిని కాదని, చేతలతోనే తానేంటో నిరూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, డిఇ వెంకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, గోదాల జానకిరామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# 60 ఫీట్ల కొత్త జెండా కర్ర సిద్ధం



**రాజంపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం దసరా పండగ రోజు ప్రత్యేకంగా త్రివర్ణ పతాకంతో 60 ఫీట్ల ఎత్తులో జెండా ఉత్సవాలను ఘనంగా నిర్వహించే ఆనవాయితీ కొనసాగుతోంది. ఈ క్రమంలో గ్రామంలోని ప్రజల సహకారంతో ఈ ఏడాది కొత్త కర్ర 60 ఫీట్ల ఎత్తైన జెండా కర్రను తయారు చేస్తున్నారు. కాసం రాంరెడ్డి, సాయిబాబా పటేల్ ఆధ్వర్యంలో సోమవారం జెండా కర్రను ముస్తాబు చేసే కార్యక్రమం జరిగింది. గ్రామంలోని 16 సంఘాల కుల పెద్దలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతూ పనులను ముమ్మరంగా చేపట్టారు. గ్రామ పెద్దలు, యువకులు కులాలకు అతీతంగా కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించుకున్నారు. త్రివర్ణ పతాకం ఆవిష్కరణతో కూడిన ఈ ఉత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. విజయదశమి రోజున జరిగే ఈ ఉత్సవాలను తిలకించేందుకు రాజంపేటతో పాటు సరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలివస్తారని గ్రామ ప్రజలు తెలిపారు.

# కామారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా రాజ్ మోహన్ రెడ్డి

**నాగిరెడ్డి పేట్, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా రాజ్ మోహన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు .ఇప్పటికే జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బీజేపీకి ఎన్నో సేవలు అందించారు. ఆయన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా నియమించింది. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని రాజ్ మోహన్ రెడ్డి తెలిపారు. బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు తన వంతు పాత్ర పోషిస్తానని తనకు జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశము కల్పించిన రాష్ట్ర బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# స్థానికంపై కాంగ్రెస్ సమీక్షా సమావేశం

మాజీ జడ్పీటీసీ నా రెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల నగర మోగనున్నందున రామారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్ నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ంమాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా, కలసికట్టుగా పనిచేసి వార్డు మెంబర్ నుండి జెడ్పిటిసి వరకు కాంగ్రెస్ జెండా ఎగిరేల కష్టపడవలసి ఉంటుందని అన్నారు. గత ఎన్నికల బరిలో రాష్ట్రంలో బి ఆర్ ఎస్ గాలి వీస్తున్న సమయంలో,రామారెడ్డి కాంగ్రెస్ వీర సైనికులు, అభిమానులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన క్రమంలో నన్ను గెలిపించిన ఘనత కాంగ్రెస్ వీర సైనికుల దేనని అన్నారు. ఈ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ జెండాను ఎగరవేసే ఘనత కాంగ్రెస్ వీర సైనికులదని, అదే పట్టుదలతో పని చేద్దామని వారందరికీ సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మలో దుర్గామాత రూపం ఆకట్టుకుంది



**రాజంపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** సద్దుల బతుకమ్మ సందర్భంగా రాజంపేట మండల కేంద్రానికి చెందిన జోగిపేట కృష్ణారెడ్డి స్వప్న కుటుంబ సభ్యులు దుర్గామాత రూపంలో బతుకమ్మను తీర్చిదిద్దారు. చిన్న పిల్లల్ని కూడా ఆకట్టుకునేలాగా అలంకరించిన ఈ బతుకమ్మను చూసి గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు.

# రాజంపేటలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి

– అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదల

**రాజంపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల రానున్న సంకేతాలతో గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది. రెండు సంవత్సరాలుగా సర్పంచులు లేక పాలన కుంటుపడిన నేపథ్యంలో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ కూడా అమల్లోకి వస్తుంది. రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు అక్టోబర్ 23, 27న జరగనున్నాయి. అనంతరం మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలు అక్టోబర్ 30,



నవంబర్ 4, 8న నిర్వహించనున్నట్లు ఎన్నికల షెడ్యూల్‌లో పేర్కొనబడింది. బీసీ జనగణన, సంక్షేమ పథకాలపై ఇప్పటికే స్పష్టత రావడంతో ఎన్నికలపై ఆసక్తి పెరిగింది. కలెక్టర్ల సమావేశం అనంతరం మండలాల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో యువత భాగస్వామ్యం గణనీయంగా పెరగనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. టిక్కెట్లు రాకపోతే రెబల్ అభ్యర్థులుగా బరిలో దిగేందుకు కూడా చాలామంది యువకులు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రధాన పార్టీల్లో యువతకు ఎంత ప్రాధాన్యం లభిస్తుందో చూడాల్సి ఉంది. రిజర్వేషన్లపై ఇంకా స్పష్టత రాకపోయినా, రాజంపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలు, తండాలలో యువత మాత్రం ఆసక్తిగా ఎదురు చూస్తూ %–% ఏ రిజర్వేషన్ వచ్చినా తమ శక్తిని చాటేందుకు సిద్ధంగా ఉన్నారు.

# 20 ఏళ్ల కష్టపడి గ్రూప్-1 ఉద్యోగం సాధించిన ఆదర్శవంతుడు





**ఎల్లారెడ్డి సెప్టెంబర్-29(ప్రజా జ్యోతి)** నిరంతర కృషి, అంకితభావం, వైఫల్యాలను అడ్డుకట్టగా మార్చుకుని లక్ష్యం వైపు సాగిపోవడం... ఇవి ఎల్లారెడ్డి వాసి మున్నం శశి కుమార్ జీవిత సారాంశం. ఇటీవల విడుదలైన తెలంగాణ గ్రూప్–1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 98వ ర్యాంక్, మల్టీ జోన్‌లో 54వ ర్యాంక్ సాధించి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ పదవిని చేపట్టిన శశి కుమార్, ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో 20 ఏళు పని చేస్తూనే, పరిశోధనలు చేసి డాక్టరేట్ పొంది, అంతిమంగా గ్రూప్–1 లక్ష్యాన్ని సాధించిన ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకం. శశి కుమార్ కుటుంబ నేపథ్యం కూడా విద్యావంతమైనది. ఆయన తల్లిదండ్రులు మున్నం రాములు, మున్నం ఇందిరా ఇద్దరూ రిటైర్డ్ టీచర్లు. భార్య మమత కూడా టీచర్‌గా పని చేస్తున్నారు. వారి కుమారులు ఆదిత్ర, శ్రీశాశ్వత్. శశి కుమార్ విద్యాభ్యాసం స్థానికంగా ప్రారంభమైంది. 1996లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎల్లారెడ్డిలో 10వ తరగతి పూర్తి చేశారు. 1998లో అదే ఊరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, 2003లో బాన్సువాడలోని ఎస్.ఆర్.ఎన్.కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తిచేశారు. అనంతరం దూరవిద్య ద్వారా మూడు పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీలు పూర్తి చేశారు: డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో హిస్టరీలో గోల్డ్ మెడల్, ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు, భోజ్ యూనివర్సిటీలో ఫిజిక్స్. తెలుగు, హిస్టరీలో యుజిసి నెట్ అర్హత సాధించి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ పొందారు. అంతేకాకుండా, తెలుగులో పీహెచ్‌డీ చేసి 2024 లో డాక్టరేట్ సంపాదించారు. ఈ విద్యా సాధనలు ఆయనకు బలమైన పునాది వేశాయి. ఉద్యోగ ప్రస్థానం 2005లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునిగా మొదలైంది. 2025 వరకు 20 ఏళ్లు ఈ వృత్తిలో పని చేశారు. ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) నిర్వహించిన పరీక్షల్లో జూనియర్ లెక్చరర్‌గా ఎంపికై, ప్రస్తుతం ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిస్టరీ బోధిస్తున్నారు. అయితే, ఆయన అసలు లక్ష్యం గ్రూప్–1. 20 ఏళ్లుగా వైఫల్యాలు ఎదురైనా, భయపడకుండా ఉపాధ్యాయునిగా కొనసాగుతూ నిరంతరం కష్టపడ్డారు. మధ్యలో జూనియర్ లెక్చరర్ పదవి సాధించి, ఇప్పుడు గ్రూప్–1లో విజయం సాధించారు. నా ప్రయాణం సాధారణమైనది కాదు. ఉపాధ్యాయునిగా పని చేస్తూనే పరిశోధనలు, చదువులు కొనసాగించాను. వైఫల్యాలు నన్ను బలపరిచాయి, ఆపలేదు" అని శశి కుమార్ పేర్కొన్నారు. ఆయన సాధన ఎంతో మంది ఉద్యోగార్థులకు, విద్యార్థులకు స్ఫూర్తినిస్తోంది. పట్టుదలతో ఏదైనా సాధ్యమే అని నిరూపించిన శశి కుమార్, ఎల్లారెడ్డి ప్రాంతానికి గర్వకారణం.ఖ

# పాఠశాలల్లో గణిత లేబరేటరీకి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 29,ప్రజా జ్యోతి.** ప్రతి పాఠశాలకు సైన్స్, గణిత ప్రయోగశాల మాన్యువల్ సరఫరా చేస్తామని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. చాలావరకు పాఠశాలలో సైన్స్ ప్రయోగశాలలో గతంలో నెలకొల్పడం జరిగింది. కానీ ఎక్కువ శాతం పాఠశాలలో గణిత ప్రయోగశాలలు లేవు. గతంలో రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ పథకం కింద ప్రభుత్వం లేబరేటరీ వస్తువుల కోసం నిధులు మంజూరు చేసింది. అని ప్రస్తుతం ఆ పథకం రద్దు కావడంతో ప్రయోగశాల పరికరాలకు నిధుల విడుదల జరగడం లేదు. వచ్చే స్కూల్ గ్రాంటు పాఠశాల అవసరాలకు సరిపోవడం లేదు. కాబట్టి ప్రభుత్వం ప్రత్యేకంగా గణిత ప్రయోగశాలకు కనీసం 10000 రూపాయలు మంజూరు చేయాలని తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర సలహాదారు చౌడారపు రాంప్రసాద్ డిమాండ్ చేశారు. గణితంలో కృత్యాధార బోధన ద్వారా అమూర్త భావనలను విద్యార్థులు త్వరగా అర్థం చేసుకోవడమే కాకుండా, భవిష్యత్తులో గణితం సబ్జెక్టు పట్ల ఆసక్తి అభివృద్ధి పెంచుకుంటారు. గణితలో ప్రయోగ పద్ధతి ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విషయాలను బోధించవచ్చు.

# బాధితులకు చెక్కుల పంపిణీ



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్29, ( ప్రజా జ్యోతి).**

కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్ గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం రిలీఫ్ ఫండు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 17 మంది లబ్ధిదారులకు 4లక్ష ల 50వేల చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ మహేందర్ రెడ్డి పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతు గ్రామంలో అర్హులైన వారికి ప్రభుత్వం నుంచిసహాయం లభించేదుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్,బిజెపి, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని, మంచి రోజు చూసి ముహూర్తం ఖరారు చేస్తామని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు,లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హాజరై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బాల్కొండ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ కు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పనివేళలో నిద్రపోతున్న పోస్ట్మాన్ అజయ్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 29** ఇందల్వాయి మండల కేంద్రంలోని తపాల శాఖ సబ్ పోస్ట్ (పోస్ట్ ఆఫీస్) కార్యాలయంలో సబ్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది అజయ్ దర్జాగా తపాలా శాఖ కార్యాలయంలో గాఢనిద్రలో నిద్రిస్తూ ఉండడం గమనార్హం. తపాల శాఖ కార్యాలయంలో ఘాడమైన నిద్రలో గురుక శబ్దాలతో కునుకు తీయడమేంటని విలేకరులు అడిగినప్పుడు నీవు ఎవరు అసలు నీకు విలేకరి ఐడి కార్డు ఉందా నా డ్యూటీ అయిపోయింది నేను నిద్రిస్తాను నీవు ఎవరు నన్ను అడగడానికి అంటూ బదులిచ్చారు. పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో ఇలాగే నిద్రిస్తే ప్రజలకు సేవలు ఎలా అందిస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా పోస్ట్ ఆఫీస్ కార్యాలయం సిబ్బంది మేనేజరు స్పందించి కార్యాలయ సిబ్బందిని అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈమధ్య మామిడిపల్లి పోస్ట్ ఆఫీస్ వ్యక్తి వద్ద పెన్షన్ ఇచ్చే 8 లక్షల రూపాయలు దొంగలించిన సమాచారం మరువకముందే ఇలా ఇందల్వాయి హెడ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో పెన్షన్ ఇచ్చే రోజుల్లో ఇలా నిద్రపోవడం ఎంతవరకు కరెక్ట్ అని తపాలా సేవా లు అందుకునే కస్టమర్లు ఆశ్చర్యపోతున్నారు. ఇకనైనా పోస్ట్ ఆఫీస్ సిబ్బంది నిద్రమత్తును వీడి ప్రజలకు సేవ చేసే పనిలో ఉండాలని అధికారులు అప్రమత్తమై కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి తగు సలహా సూచనలు ఇవ్వాలని కోరుకుందాం.



# పీజీ పీఎస్సీ గ్రూప్-1లో రవితేజ విజయం

– కామారెడ్డి శిక్షణ డిప్యూటీ కలెక్టర్గా నియామకం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 29. (ప్రజాజ్యోతి)** టిజీపిఎస్సి గ్రూప్–1 లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన కామారెడ్డి జిల్లాలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ గా నియామకమైనా రవితేజ సోమవారం ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మొక్కను అందజేశారు.

# శ్రీ దుర్గా భవాని యూత్ మండలి ఆధ్వర్యంలో ఘనంగా దేవి పూజ



**బాల్కొండ ఆర్ సి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా.. భీంగల్ మండలం పల్లికొండ గ్రామంలోని శ్రీ దుర్గా భవాని యూత్ మండలి ఆధ్వర్యంలో దుర్గాదేవి మండపంలో దేవీ నవరాత్రులను పురస్కరించుకొని ఘనంగా పూజలు నిర్వహించి అన్న సత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది 500 మంది అనేక భక్తులు పూజలు నిర్వహించి అన్న సత్రా పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు ఇట్టి కార్యక్రమంలో యూత్ సభ్యులు కచ్చకాయల పద్మ, మాలెపు లత, సంధ్యా, సవిత, దేవేందర్, అక్షయ్, పోలకం నవతేజ్, శ్రీనివాస్, నరేష్ తదితర భక్తులు పాల్గొన్నారు

# గణిత పరికరాలకు దాతల సహాయం



**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 29,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ పాఠశాల లో దాతల సహాయంతో గణిత ల్యాబ్ పరికరాలు ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యా యుడు రాంప్రసాద్ తెపిపారు. వారికీ కృతజ్ఞతలు తెలిపారు.ఖ

# సిసి రోడ్ మురికి కాలువల నిర్మాణనికి భూమి పూజ



**ఆర్మూర్, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామంలో ఎస్సీ కాలనీలో సిసి రోడ్ మురికి కాల్వల నిర్మాణానికి కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేశారు. ఎస్ సి సి ఆర్ ఆర్ నిధుల నుండి 16 లక్షలు టెండర్ ద్వారా మంజూరు. కావడం జరిగిందని ఈ నిధులతో పనులను చేయడానికి ప్రారంభం చేయడం జరిగింది ఎన్నికలు సమీపిస్తుండడంతో ముందుగా పనులను ప్రారంభిస్తున్నట్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ నిధులను మంజూరు చేయడానికి కృషి చేసిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సుకన్య, మాజీ ఉప సర్పంచ్ గంగాధర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చౌట్‌పల్లిలో వైద్య శిబిరం





**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 29,ప్రజా జ్యోతి.** కమ్మర్ంపల్లి మండలం చౌటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో మహిళ వైద్య నిపుణులు డాక్టర్ శ్వేతా, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సుధాకర్, డెంటిస్ట్ డాక్టర్ సతీష్ చంద్ర పాల్గొని సేవలందించారు అందేవిధంగా ఈ శిబిరంలో రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్పందన, ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, సూపర్వైజర్ స్వరూప, ఫార్మసిస్ట్ అరుణ్, ల్యాబ్ టెక్నీషియన్ పవన్, దుర్గా దివ్య, మమత, విజయలక్ష్మి, శోభారాణి, ప్రసన్న, జయ, సుప్రియ, లక్ష్మి, రూప,గీత, శ్యామల, డిఇఓ మధు, మొదలగు వారు పాల్గొన్నారు

# సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్29** రాయిలాపూర్ గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి వెళ్ళే దారిలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని గ్రామ మాజీ సర్పంచ్ కుర్మ శేఖులు తన సొంత ఖర్చులతో చెరువు కట్టమీద ఉన్నటువంటి ముళ్ళపోదలు, చెత్తాచెదారాన్ని డోజర్ బండితో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరిగుంతంలో సద్దుల బతుకమ్మ వేడుకలు



**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 29 :** తెలంగాణ రాష్ట్రానికి సొంతమైన రంగురంగుల పండుగ బతుకమ్మ మన ఉనికికి మూలం ప్రకృతి, సకల చరాచర సాధనకు జన్మనిచ్చింది ప్రకృతి. ఆ ప్రకృతి సంపూర్ణ ఆరాధనే బతుకమ్మ పండుగ వేడుక. ఈ పండుగ ఒక ఉత్సాహం ఉల్లాసమే కాదు సంఘజీవన తత్వికతకు నిదర్శనం, స్నేహ మాధుర్యాలకు ప్రతీక పుడమి తల్లి గొప్పతనాన్ని తెలిపే పండుగ ప్రకృతిని ఆరాధించేందుకు ఈ పండుగ వేదికగా నిలుస్తుంది. అన్నింటికంటే ప్రత్యేకమైనది ఈ పండుగలో స్త్రీలందరూ కలసి పాటలు పాడుతూ, బతుకమ్మ ఆడుతూ ఆనందోత్సాహాలతో గడుపుతారు. 9 రోజులపాటు జరుపుకునే ఈ సంబరాలలో మహిళల ఆనందం అంబరాన్ని తాకుతుంది. రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి సంతోషంగా జరుపుకుంటారు. మండలంలోని వరిగుంతం గ్రామంలో బతుకమ్మ పండుగ ఘనంగా జరిగింది. స్త్రీలు ఎలాంటి అర మరికలు ఆర్థిక కులాంతరాల తేడాల్లేకుండా కలసి నిర్వహించుకున్నారు.

# వృద్ధులకు నిత్యాన్నదానం

– మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



**వెల్దుర్తి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 29** వృద్ధాప్యంలో ఉన్న వారు చివరి రోజుల్లో నానా ఇబ్బందులు పడుతుంటారు. అందరూ ఉన్నా కాస్తంత అన్నం కోసం ఎదురుచూసే వృద్ధులు ఎందరో ఉన్నారు. ఇక వాళ్లకుంటూ ఎవరూ లేని వృద్ధుల బాధలను చెప్పలేం. అలాంటి వారి గురించి ఆలోచించే వ్యక్తి వెల్దుర్తి మండల మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి. ప్రతిరోజు సమయానికి వారి కడుపు నింపుతూ, వాళ్ల కళ్లలో ఆనందాన్ని నింపుతున్నాడు. రోజూ గ్రామంలో ఎవరూ లేని, కుటుంబ ఆదరణకు నోచుకోని సుమారు 30 మంది వృద్ధులకు స్వయంగా తన ఇంట్లోనే భోజనం ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు. కుల మతాల పట్టింపులు లేకుండా అవసరమైన వారందరికీ భోజనాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గ్రామంలోని 30 మంది వృద్ధులకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వృద్ధులకు, ఆర్థికంగా వెనకబడిన వారికి సేవ చేయాలనే ఆశయంతో సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**రేగోడ్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 29:** రేగోడ్ మండల కేంద్రంలోని రేగోడ్ గ్రామంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు ప్రతి వాడ వాడలో సద్దుల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు అలాగే తొమ్మిది రోజులు ప్రతిరోజు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈరోజు చివరి రోజు సద్దుల బతుకమ్మ దీనిని పెద్ద బతుకమ్మ అని కూడా అనడం జరుగుతుంది. ఆడపడుచులు భారీ ఎత్తున బతుకమ్మ సంబరాలలో ఆటపాటలతో చిందులతో రేగోడు గ్రామంలో అందరూ పాల్గొనడం జరిగింది ఈ యొక్క గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్29** మండల పరిధిలోని వెల్మకన్న ,కొట్టాల లింగంపల్లి కంచనపల్లి,భుర్గుగడ్డ ,పాంపల్లి,సదాశివపల్లి, భుజరం పేట, కుకుట్లపల్లి,మూట్రాజ్ పల్లి , రాజీ పేట,వెంకటాపూర్ ఆర్ , తునికి , వెంకట్రావు పెట్, తో పాటు వివిధ గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకల హడావిడి కనిపించింది తీరొక్క పువ్వులతో అందంగా అలంకరించిన బతుకమ్మలను సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు గ్రామంలోని ప్రధాన వీధుల్లో బతుకమ్మ ఘాట్ల వద్ద బతుకమ్మ లను పెట్టి బతుకమ్మ ఆటలు ఆడారు. యువతి యువతులు కోలాటం ఆటలతో సందడి చేశారు. అనంతరం గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు మహిళలు యువకులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య – అక్టోబర్ 12 నుండి 14 వరకు పల్స్ పోలియో





**సంగారెడ్డి, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** అక్టోబర్ 12 నుండి 14 వరకు నిర్వహించే పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు – జిల్లాలో 1,88,895 మంది 0–5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నట్లు వీరందరికి పల్స్ పోలియో చుక్కల మందు వేయాల్సి ఉందని ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సర్వే ద్వారా అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ, మున్సిపల్ కమిషనర్లు ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ,పట్టణాలలో టాం టామ్ ల ద్వారా గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆయా గ్రామాలలో పట్టణాలలో జరిగే పల్స్ పోరియో కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 1583, అంగన్వాడి సిబ్బంది 1505 ,ఆశా వర్కర్లు 904 మంది సిబ్బందితో పల్స్ పోలియో ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ నిర్మల , కలెక్టర్ కు తెలిపారు . విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల ద్వారా అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు . అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు , సి డి పి ఓ లు అందరూ టీకా శిక్షణలు , పల్స్ పోలియో కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా సూచనలు ఇవ్వాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, అధికారిని ఆదేశించారు. జిల్లా విద్యా అధికారి ఆధ్వర్యంలో మండలాధికారుల సమన్వయంతో మండల స్థాయిలో ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో సమీక్షలు నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంచేయాలన్నారు .జిల్లా లోని అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో ట్రాన్సిట్ బూతుల ఏర్పాటుకు ఆర్టీసీ సిబ్బంది ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం స్వచ్ఛంద సంస్థలైన రోటరీ క్లబ్ , రెడ్ క్రాస్, ఐఎంఏ, జిహెచ్ఎంసి సిబ్బంది స్వచ్ఛందంగా భాగస్వాములయ్యే ల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో జానకి రెడ్డి, డి డబ్ల్యు ఓ లలిత కుమారి అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 29** మెదక్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు అయిన ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ ,కౌంటింగ్ హాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలైన ఎంపీటీసీ ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిందని, నేటి నుంచి జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో సరైన వసతులు కల్పించాలన్నారు. అధికారులను మహాత్మ జ్యోతిబా పాఠశాలలో ఉన్న గదులు, సెక్యూరిటీ, మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ హరిబాబు ఎంపీ ఓ కరిముల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహా గొప్పది

– సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత







**కొల్చారం (ప్రజాజ్యోతి)** దానాలన్నిటిలో అన్నదానం మహా గొప్పదని భవాని కమిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి, కోశాధికారి సంగమేశ్వర్లు స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రమైన కొల్చారం లోని శివాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన మాత దుర్గా భవాని సరస్వతి మాతా అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చింది. మండపం సన్నిధి శివాలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అక్షర భ్యాసం చేపట్టారు. దాతలు చౌరి గారి నాగభూషణం, చౌరి గారి పెద్ద కిషన్, పాంద్ర వెంకటేష్, తిమ్మాన్న గారి సురేష్, తెనుగు మహేందర్, గంగసాని మహేశ్వర్ రెడ్డి, నింగోళ్ల పెద్ద రాజు, ర్యాగల్ల ఆనంద్, పాల్వంచ రాజేందర్ గౌడ్, తెనుగు శేఖర్ లు సహకరించగా అన్నదాన వితరణ విజయవంతమైంది. భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై దుర్గామాతను దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొనీ ప్రసాదాన్ని స్వీకరించారు. మాల ధారణ చేసిన భక్తులు, కమిటీ సభ్యులు వడ్ల ప్రభాకర్,చౌరి గారి చిన్న రాములు, పట్లూరి నర్సింలు,నింగోళ్ల చెన్నయ్య, బొజ్జ వెంకటరమణ, భాస్కర్, ఆకుల సిద్ధిరాములు, కుమ్మరి నాగరాజు, అశోక్ గౌడ్,మనోహర్, శివకుమార్ గౌడ్, రామకృష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, తమ్మలి సంతోష్, టి. ఆంజనేయులు దేవన్నగారి ప్రశాంత్, ఎండుగుల కృష్ణ, పెద్దాపురం రమేష్, సత్యం,అశోక్, సంజీవ్ రావు,అఖిల్, రామానుజం, దశరథం, సాకేత్,రామానుజం,నవీన్, సాయి కుమార్, అరుణ్,దశరథం,అఖిల్, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ల కదలిక

– మహాకవి కాళోజీ సమాజాన్ని చైతన్య పరిచే మహత్తర శక్తి అక్షరం

– అక్షర సేద్యం ఫౌండేషన్ రామునిపట్ల –సిద్దిపేట జిల్లా







**నంగునూరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ల కదలిక" అన్నారు మహాకవి కాళోజీ. సమాజాన్ని చైతన్య పరిచే మహత్తర శక్తి అక్షరం. ప్రతి ఒక్కరు అక్షరాస్యులైనప్పుడే ఈ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంపొందింప చేయడానికి పరీక్షలు నిర్వహించి,వారిలో ఉన్న సృజనాత్మక అంశాలను వెలికి తీసి,తగిన ప్రోత్సాహాన్ని ఇవ్వాలనే సదుద్దేశంతో 2015 సంవత్సరం విజయదశమి రోజున స్థాపించబడింది "అక్షర సేద్యం పౌండేషన్ ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడం వలన ఎంతోమంది ప్రేరణ పొంది ,వారు కూడ ప్రతిభావంతులయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇచ్చేది చాలా చిన్న బహుమతులు. ఇవి విద్యార్థులకు ఎక్కువగా ప్రోత్సాహన్ని ఇవ్వగలవు అని ఆశిస్తున్నాము. పుస్తకాలు జ్ఞాన జ్యోతులు .విద్యార్థుల దృష్టి పుస్తకాల వైపు ఆకర్షించడానికి చేసే చిరు ప్రయత్నమే ఈ ఫౌండేషన్ ప్రధాన ఆశయం. 2007 లో రాజగోపాల్ పేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "అక్షర "పక్ష పత్రిక ప్రేరణ తో ఆనాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి 2015 లో రామునిపట్ల కేంద్రంగా స్థాపించినదే ఈ అక్షర సేద్యం ఫౌండేషన్.( ప్రస్తుతం సిద్దిపేట కేంద్రం ).ఫౌండేషన్ సభ్యులు దాతల సౌజన్యంతో లక్షలాది రూపాయల ఖర్చుతో ఈ కార్యక్రమాలు చేయడం జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షులు గా భైతి దుర్గయ్య,ప్రధాన కార్యదర్శి గా వేల్పుల రాజు (టీచర్ ),కోశాధికారి గా గుజ్జు అశోక్ కుమార్ (సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ) , ఉపాధ్యక్షులుగా దూది కట్ల నరేందర్ (జూనియర్ అసిస్టెంట్ ), సంయుక్త కార్యదర్శిగా మ్యాన లలిత (టీచర్ ),కార్యవర్గ సభ్యులుగా రంగు నవీన్,భైతి అనిల్ కుమార్,వేల్పుల కవిత విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటి వరకు చేసిన 60 కి పైగా కార్యక్రమాలు విద్యార్థులలోని సృజనాత్మకత పెంపొందించడానికి కథలు, కవితలు, పద్యములు, వ్యాసములు, చిత్రలేఖన అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం. జరిగిందన్నారు బాల సాహిత్యంలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వారిని గుర్తించి గౌరవించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే ఉద్దేశ్యంతో నీతి కథల పుస్తకాలు కొనుగోలు చేసి వివిధ పాఠశాలలకు బహూకరణ ఇప్పటి వరకు 14 పుస్తకాలు ప్రచురించి,వివిధ పాఠశాలలకు,బాలలకు అందించడం జరిగిందనీ అన్నారు. బాల సాహిత్య వికాసం కొరకు పత్రిక నిర్వహణ యువ క్రీడాకారులను ప్రోత్సహించే భావనతో వారి ప్రతిభను గుర్తించి గౌరవించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి,పాఠశాల స్థాయిలో సాహితీ పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగిందన్నారు కరోనా కష్టకాలంలో వలస కార్మికులకు చేయూత నివ్వడం. తో పాటు ఎన్నో కార్యక్రమాలను అక్షర సేద్యం ఫౌండేషన్ ద్వారా చేయడం జరిగిందని తెలిపారు.

## మై కార్స్" ఎన్.ఎస్.ఎంటర్ ప్రైజెస్‌ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి) :** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ కాకతీయ హిల్స్ చౌరస్తా లో సాయి కుమార్ కొంతం, నవీన్ గుంటుపల్లి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మై కార్ కార్ డిటైలింగ్ స్టోర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా వాహనదారులకు విశేషమైన సేవలను అందిస్తూ మై కార్ మంచి ఆదరణ, పేరును సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అజయ్ చౌదరి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు స్టాలిన్ రెడ్డి, జశ్వంత్, బిక్షపతి, చంద్రయ్య, రాం నర్సయ్య, కురుమూర్తి, అంజనేయులు, నర్సింగ్ రావు, స్వామి, మహిళా నాయకురాలు లలిత రెడ్డి, కృష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ పరిధి చంద్రగిరి నగర్‌లో శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొని..129 సూరారం డివిజన్ పరిధి సంజయ్ గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి,నార్లకాంటి ప్రతాప్,సందీప్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,నాగ శ్రీనివాస్ రెడ్డి,కూన మహేష్ గౌడ్,శ్రవణ్,శివ,హేమంత్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ నగర్ శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాలు

### - కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి ప్రతినిధి :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో జబి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సచివాలయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులుతో కలిసి శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు కూర్మారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, శ్రీధర్ మరియు కాలనీ ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, ఆంజనేయులు,గోపాల్ రెడ్డి,శ్రీధర్,హరీష్,హరగోపాల్,విజయ్ ఫణి,సుధీర్ కుమార్ మరియు పార్టీ సీనియర్ నాయకులు శరత్ కుమార్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతితో మానవ అనుబంధాన్ని గుర్తుచేసే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ:

### - గోదావరి అంజిరెడ్డి





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భీమని విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని గుర్తుచేసే వినూత్నమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైన అంశాలన్నింటినీ పాట రూపంలో ఆలపించే అద్భుత ఘట్టం బతుకమ్మ సొంతమని అన్నారు. ఈ పండుగ ఎలా మొదలైందో చెప్పడానికి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ అస్తిత్వం అనడంలో మాత్రం అతిశయోక్తి లేదని అన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు భీమని విజయలక్ష్మి పసుపు కుంకుమలతో పాటు చీరలను వాయినంగా అందజేశారు.తన ఆహ్వానాన్ని మన్నించి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ నాయకురాళ్లు రాధ మూర్తి,పద్మ, రేణుక, గాయత్రి,మహేశ్వరి,కాంచన కృష్ణ, వినీత సింగ్, స్నిగ్ధ తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి






- మూడు మాసాల్లోనే సిసిఐ కంపెనీకి రూ 9 కోట్ల నష్టం
- కొంతమంది కార్మికుల కారణంగా ఇబ్బందులు
- పోలీసుల రక్షణ కావాలంటూ సీఐకి ఫిర్యాదు

**తాండూరు సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి :** భారత ప్రభుత్వం ఆధీనంలో కొనసా గుతున్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కంపెనీలో పనిచేస్తున్న కొంతమంది కార్మికులతో తోటి కార్మి కులకు ఇబ్బంది కలుగు తుందని సీసీఐ కర్మాగార (జీఎం) జనరల్ మేనేజర్ శరత్ కుమార్, కంపెనీ పర్సనల్ డిపార్ట్మెంట్ (హెచ్ ఓ డి) అమిత్ రంజన్, పలు విభాగాలకు చెందిన డిపార్ట్మెంట్ అధికారులు తాండూరు రూరల్ సీఐ నై నగేష్ కు లిఖిత పూర్వకమైన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచే స్తున్న కొందరు కావాలని విధులకు గైరాజరవుతూ కంపెనీ నీ నష్టాల బాటలో నడిపిం చేందుకు ప్రయత్ని స్తున్నారని గుర్తు చేశారు.ఇట్టి విష యంలో తాండూర్ సిమెంట్ ఫ్యాక్టరీలో కోర్టు నిషేధాన్ని అమలు చేయ డం, సాధారణ కార్యకలాపాల పునరుద్ధరణకు తక్షణ పోలీసు వారి ప్రొటెక్షన్ అవసరమని చెప్పారు.12 ఆగస్టు 2025న తాండూరు డీఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశ అంశాలను కూడా ప్రస్తావి స్తున్నామని చెప్పారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, తాండూర్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజ మాన్యం పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు అయిన మేము, వికారా బాద్ జిల్లా, తాండూర్ మండలం, కరణ్ కోట్ సిసిఐ సిమెంటు కంపెనీ ప్రాంగణంలో కార్యకలాపాలకు నిరంతరం అంత రాయం కలిగిస్తూ తీవ్రమైన శాంతిభ ద్రతల సమస్యలను చేయడం కోసం కొంత మంది కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఈ సమస్యలు ప్రధానంగా ప్యాకింగ్ ప్లాంట్ కార్యకలా పాలలో అవుట్సోర్స్ ఏజెన్సీల ద్వారా నియమించబడిన కొంతమంది ఉద్యోగ ఆధారిత కాంట్రాక్టు కార్మికుల చట్టవి రుద్ధమైన, అంతరాయం కలిగించే లాగున ఆటంకం కలిగిస్తు న్నారని చెప్పారు. జూలై 2025 నుండి, ప్రధానంగా గ్రామాల సమీప నుండి ఉద్యోగ ఆధారిత కాంట్రాక్ట్ కార్మికుల బృందం ప్యాకింగ్ ప్లాంట్లో సిమెంట్ బ్యాగ్ లోడింగ్ కు సంబంధిత సేవల కోసం ఒప్పంద కార్మిక ఏజెన్సీ ద్వారా నియ మించబడిన కార్మికులు విధులకు గైరజరవుతూ కంపెనీ విధులకు ఇబ్బంది కలిగిస్తున్నారని చెప్పారు. చేయవలసిన పనులు చేయకుండా ఇతర ఉద్యోగులకు కూడా ఆటం కలిగించే కార్యకలాపాలకు పలుకుపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్, ప్రొటెక్షన్ ఎలక్ట్రిషన్ మెకానికల్ స్టోర్స్ ఎంప్లాయిస్ విభాగం కు చెందిన కార్మికులు ఉన్నారు.

## ఫైవ్ ఎలిమెంట్స్ ఇన్‌ఫ్రా ఆల్టిలియా తుక్కుగూడలో విలాసవంతమైన విల్లా ప్రాజెక్ట్ ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** ఫైవ్ ఎలిమెంట్స్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, దక్షిణ హైదరాబాద్‌లో వేగంగా ఎదుగుతున్న తుక్కుగూడలో 'ఆల్టిలియా' పేరుతో అత్యాధునిక ప్రీమియం విల్లా కమ్యూనిటీని ఆవిష్కరించింది. 7.8 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్‌లో 70 వాస్తు సరిగా అమర్చిన 4బిహెచ్‌కే విల్లాలు నిర్మించబడుతున్నాయి. లగ్జరీ, పచ్చదనం, ప్రకృతి సమతుల్యంను సమన్వయం చేస్తూ ఈ విల్లాలను రూపకల్పన చేశారు. హెచ్ఎండీఏ, రేరా అనుమతులు పొందిన ఈ ప్రాజెక్ట్ పారదర్శకత, నాణ్యత,విశ్వసనీయతలో మైలురాయిగా నిలుస్తుందని కంపెనీ తెలిపింది.

మూడు అంతస్తుల నిర్మాణం, 4,600 చదరపు అడుగులకుపైగా విస్తీర్ణ 4 బెడ్రూములు, ప్రత్యేక హోమ్ థియేటర్, సర్వెంట్ క్వార్టర్ కార్ల పార్కింగ్ సదుపాయం, ఎలివేటర్ ప్రొవిజన్

**లివింగ్-డైనింగ్ ఏరియాలో ఇటాలియన్ :** ఆల్టిలియా విల్లా కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, మల్టీపర్పస్ హాల్, అతిథి గదులు, లైబ్రరీ, యోగా-ఏరోబిక్స్ స్టూడియో, ఇండోర్ గేమ్స్, కేఫిటేరియా, బిజినెస్ లౌంజ్, ఇన్‌ఫర్మరీ వంటి విభిన్న సదుపాయాలు కల్పించారు.అలాగే స్విమ్మింగ్ పూల్స్, ల్యాండ్‌స్కేప్డ్ గార్డెన్స్, ఔట్‌డోర్ జిమ్‌లు, పార్టీ లాన్స్, అంపై థియేటర్, స్పోర్ట్స్ కోర్ట్స్, పిల్లల ఆటస్థలాలు, పెట్ పార్క్ వంటి విలాసవంతమైన వసతులు ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ వర్షపు నీటి సంరక్షణ,నీటి పునర్వినియోగం, సెంట్రలైజ్డ్ వాటర్ సాఫ్టెనింగ్, అండర్‌గ్రౌండ్ కేబులింగ్, చెట్లతో కప్పిన రోడ్లు వంటి సదుపాయాలు ఏర్పాటు చేశారు. భద్రత కోసం డీజీ బ్యాకప్, సోలార్ ఫెన్సింగ్, 24 గంటల సీసీటీవీ పర్యవేక్షణ ఏర్పాటు చేశారు. ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో ఉండటంతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ప్రధాన ఐటీ కారిడార్లు, రాబోయే ఇండస్ట్రియల్ హబ్‌లకు తక్కువ సమయంలో చేరుకునే సౌకర్యం ఉంది. ప్రశాంత వాతావరణంలోనూ నగర సౌకర్యాలు కోల్పోకుండా నివసించాలనుకునే కుటుంబాలకు ఆల్టిలియా సరైన ఎంపికగా నిలుస్తుంది. ప్రారంభోత్సవానికి జాగిల్ ఫౌండర్ & ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శ్రీ రాజ్ పి.నారాయణం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దక్షిణ హైదరాబాద్‌లో ఆల్టిలియా ప్రీమియం లివింగ్‌కి కొత్త ప్రమాణం సృష్టిస్తోంది. లగ్జరీ, ప్రకృతి సమతుల్యం, కమ్యూనిటీ లైఫ్‌ను సమన్వయం చేస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. ఫైవ్ ఎలిమెంట్స్ ఇన్‌ఫ్రా కో-ఫౌండర్ & డైరెక్టర్ డాక్టర్ కోటి రెడ్డి భవనం మాట్లాడుతూ..మా దృష్టి కేవలం విల్లాలను లగ్జరీగా నిర్మించడమే కాదు. పర్యావరణాన్ని గౌరవించే విధంగా, ప్రకృతితో కలిసిపోతూ, స్థల వినియోగం, కాంతి, సౌకర్యాలను సమతుల్యం చేస్తూ తీర్చిదిద్దాం. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకున్న కుటుంబాలకు ఆల్టిలియా సరైన వేదిక" అన్నారు.

## టెన్నిస్‌లో 30వ వార్షికోత్సవం నిర్వహిస్తున్న డీసీఎం శ్రీరామ్ లిమిటెడ్

DCM SHRIRAM
Growing with trust

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** భారత టెన్నిస్‌లో 30వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటూ, డీసీఎం శ్రీరామ్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఫెనెస్టా ఓపెన్ నేషనల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ సెప్టెంబర్ 29న న్యూఢిల్లీ డిఎల్‌టిఏలో ఘనంగా ప్రారంభం కానుంది హైదరాబాద్, సెప్టెంబర్ 29, 2025: దేశీయ టెన్నిస్ ప్రతిభను ప్రోత్సహించడంలో తమ అంకితభావాన్ని మరోసారి రుజువు చేస్తూ, డీసీఎం శ్రీరామ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 30వ ఫెనెస్టా ఓపెన్ నేషనల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ సెప్టెంబర్ 29న న్యూఢిల్లీలోని డిఎల్‌టిఏ కాంప్లెక్స్‌లో ప్రారంభం కానుంది. డీసీఎం శ్రీరామ్ లిమిటెడ్ మద్దతుతో, ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ ఢిల్లీ లాన్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఫెనెస్టా ఓపెన్ భారతదేశపు అతిపెద్ద దేశీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌గా నిలుస్తోంది. ఈ టోర్నమెంట్ దేశవ్యాప్తంగా ఉన్న అగ్రస్థాయి పోటీదారులను ఆకర్షిస్తుంది.పురుషులు, మహిళలు అండర్-18/16/14 (బాలురు & బాలికలు) విభాగాలను కవర్ చేసే ఏకైక సమగ్ర జాతీయ ఛాంపియన్షిప్‌గా, ఫెనెస్టా ఓపెన్‌లో రోహన్ బోపన్న, సోమ్‌దేవ్ దేవవర్మన్, యుకి భాంబ్రి, సానియా మీర్జా, రుతుజా భోసలే వంటి ప్రముఖ భారతీయ టెన్నిస్ తారలు పాల్గొంటున్నారు. 30-సంవత్సరాల మైలురాయి గురించి మాట్లాడుతూ... మిస్టర్.అజయ్ ఎస్ శ్రీరామ్, చైర్మన్ & సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్,మిస్టర్. విక్రమ్ శ్రీరామ్, వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, డిసిఎం శ్రీరామ్ లిమిటెడ్ ఇలా అన్నారు,భారత టెన్నిస్‌కు శాశ్వత వేదికగా నిలిచిన ఫెనెస్టా ఓపెన్ నేషనల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ 30వ ఎడిషన్‌ను జరుపుకోవడం మాకు గర్వంగా ఉంది.ప్రతిభను ముందుగానే గుర్తించి,అవకాశాలను అందించడం, అథ్లెట్లను జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ ఆశయానికి చేరుకోవడంలో మద్దతు అందించడం పట్ల మా విజన్ స్పష్టంగా ఉంది.వారు ఇంకా ఇలా అన్నారు ప్రతి పాల్గొనేవారు అభిరుచి, స్థితిస్థాపకత క్రీడా నైపుణ్యంతో ఆడాలి.ఈ ఛాంపియన్షిప్ వారి క్రీడా ప్రయాణంలో ఒక నిర్ణయాత్మక దశగా నిలవాలి,అని ట్వీట్ చేశారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్




### ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** పటాన్చెరులోని శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం శేరిలింగంపల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లో ఉత్సవ కమిటీ వారు ప్రతిష్టించిన దేవి అమ్మవారిని దర్శించుకుని అన్నసమారాధనలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారని అన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్,మాజీ కార్పొరేటర్ సపన్న దేవ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, లింగ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు,రమేష్, రవీంద్ర చారీ, రాజు, అజ్జు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**మోమిన్ పెట్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పెట్ మండలంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మహిళలు అత్యంత వైభవంగా ఆడుతూ పాడుతూ బతుకమ్మలను చెరువు వద్ద వాగుల వద్ద వెళ్లి ప్రత్యేక పూజలు చేసి ఒకరికొకరు మహిళలు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు దుర్గం చెరువు ఇస్తుతల్గ్రామం మహిళలు ప్రధాన కూడా బతుకమ్మను పెట్టి ఆటపాటలతో అలరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆడపడుచులు యువతీ యువకులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సామూహికంగా ఉత్సవాల్లో పాల్గొని వాగుల వద్దకు చెరువుల వద్దకు వెళ్లి నిమజ్జనం చేశారు

## ఆధ్యాత్మిక వాతావరణంలో బతుకమ్మ వేడుకలు





**మోమిన్ పెట్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** తొమ్మిది రోజులు బతుకమ్మను రోజుకు ఒక తీరుగా పేర్చి ఆడపడుచులు ఒకచోట బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఎంతో ఘనంగా నిర్వహించుకొని శనివారం మండలం లోని మోమిన్ పెట్ మొరంగపల్లి వెల్చల్ దుర్గం చెరువు క్యాసారం మేక వనం పల్లి బురుగుపల్లి అమ్రాధికాలవ్ అమ్రాద కుర్దు బూరుగుపల్లి చీమలదరి దేవరంపల్లి టేకులపల్లి రామ్నాథ్ గుడిపల్లి మల్రెడ్డిగూడెం గోవిందాపూర్ చక్రంపల్లి తదితర గ్రామాల్లో బతుకమ్మ పండుగ పురస్కరించుకొని తీరక్క పూలుతో బతుకమ్మను అందంగా ముస్తాబు చేసి గ్రామాల్లోని బతుకమ్మను సాగనంపారు. మహిళలు యువతులు ఆటపాటలు ఆడి ఘనంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.

## పసుమాముల దుర్గమాత ఉత్సవ మండపం వద్ద ఘనంగా బతుకమ్మ, దాండియా



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పసుమాముల గాందీ విగ్రహం వద్ద దుర్గమాత ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారిని 7వ రోజు ఆదివారం శ్రీ మహా చండి దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయమైన రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద ఎత్తున హాజరై బతుకమ్మ, దాండియా కార్యక్రమాల్లో నిమగ్నమై ఉత్సాహంగా ఆడి పాడారు. వృద్ధ మహిళలు ఆలపించిన బతుకమ్మ పాటలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గమాత ఉత్సవ కమిటి అధ్యక్షులు వడ్డేపల్లి స్వామి గౌడ్, సభ్యులు, దాతలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా నవరాత్రి పూజలు - అన్నదాన కార్యక్రమం



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి ప్రతినిధి :** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీలో జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు సందర్భంగా ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అలంకారంతో వేద పండితులు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు రేపు దుర్గాదేవిగా దర్శించి ఉన్నారని అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం అందరి మీద ఉండాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హోమము మరియు అన్న ప్రసాద కార్యక్రమం తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మరియు లింగాల దశరథ్ గౌడ్ మరియు ముద్దగొని మనీష్ గౌడ్ చీర శ్రీనివాస్ గోపాల్ ముదిరాజ్ ఊరుకొండ రమాదేవి అమలా ముదిరాజ్ మరియు దుర్గా నగర్ కాలనీ డిఫెన్స్ కాలనీ లక్ష్మీ గణేష్ నగర్ కాలనీ కర్మన్ ఘాట్ శుభోదయం కాలనీ మరియు మహిళా భక్తులు మరియు జై భవాని ఉత్సవ్ కమిటీ సభ్యులు రంజిత్ గుప్తా భావేష్ కుమార్ అర్జున్ వంశీ మనోహర్ శేఖర్ రెడ్డ గోలు వాసు చైతన్య రెడ్డి దీపక్ ముదిరాజ్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఆగలేం.. అడుగేయలేం

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డు వెళ్లే ప్రధాన రహదారి బురదగా మారడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంటు న్నారు.ఎన్నోసార్లు





అడిగినా నాయకులు పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. రహదారి మధ్యలో గుంత ఏర్పడి వర్షపునీరు నిల్వ ఉంటోందని చెబుతున్నారు. పాదచారులు నడవడానికి అవస్థలపాలవుతున్నారని, రహదారి నిర్మాణం చేపట్టాలని విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.త్వరగా రహదారి నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## బతుకమ్మ పండుగ నేపథ్యంలో పోలీసుల అలర్ట్



జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి )
జగిత్యాల పట్టణంలో సోమవారం బతుకమ్మ పండుగ జరుగనుండగా జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ పోలీసు సిబ్బందిని అలర్ట్ చేశారు. బతుకమ్మకు అవసరమయ్యే పూలు, సామాగ్రి విక్రయ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని మైకుల ద్వారా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నారు. మహిళలు బతుకమ్మ పూలు కొనుగోలు చేస్తుండగా వారి పక్కకు పూలు కొనే కష్టమర్లుగా వచ్చి ఏమరుపాటుగా ఉంటే మెడ లోని బంగారు నగలు, పర్సులు, సెల్ ఫోన్ లు ఎత్తుకెళ్లే గ్యాంగ్ జగిత్యాలలో సంచరిస్తుందని, ప్రజలు గమనించాలని సూచిస్తున్నారు. జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా, టవర్ సర్కిల్, కొత్త బస్ స్టాండ్ చౌరస్తా ఇతర రద్దీ ప్రాంతాల్లో అలర్ట్ గా ఉండాలని ప్రజలకు సూచిస్తున్నారు.

## గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.**
**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

జగిత్యాల,సెప్టెంబర్ 29,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాల



యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## కండ్లపల్లి చెరువు కట్టను పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 29,ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలోని ఉప్పరిపేట్ కండ్లపల్లి చెరువు కట్ట కుంగడంతో చెరువు కట్టను చెరువు మత్తడిని పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.చెరువు





పరిశీలించిన జీవన్ రెడ్డి అధికారులతో మాట్లాడి చెరువు కట్ట కింద బుంగ పడినట్టు అనుమానంగా ఉంది అని కట్ట తెగుతే కింది గ్రామాలు వరద తీవ్రతకు నీట మునుగుతాయి అని అన్నారు.అధికారులు వెంటనే చెరువు కట్ట ప్రాంగణానికి చేరుకొని జీవన్ రెడ్డి తో కుంగిన కట్టను మత్తడిని పరిశీలించారు.జీవన్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ వెంటనే చెరువు 4 తూములు తెరవాలని సూచించారు.తూములు తెరవకపోతే నీటి ప్రవాహాన్ని ఆపడం సాధ్యం కాదు అన్నారు.ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యను వివరించారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రాంత ప్రజలు ఉన్నారు.

# నూకపెల్లి సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలు

## ఘనంగా సరస్వతి హెూమం, అక్షరాబ్యాసాలు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

జగిత్యాల అర్బన్, సెప్టెంబర్29, ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలోని నూకపెల్లి అర్బన్ గ్రామం సరస్వతి నగర్ లో కోలువై ఉన్న శ్రీ ధ్యాన జ్ఞాణ విజ్ఞాన సరస్వతి మాత ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు.చదువుల తల్లి సరస్వతి దేవి జన్మ నక్షత్రం సందర్భంగా చిన్న పిల్లలకు అక్షరాబ్యాసం లు ఘనంగా నిర్వహించారు.దసరా నవరాత్రులు మూల



నక్షత్రం సందర్భములో వేద పండితుల చే సరస్వతి హెూమము నిర్వహించారు.సరస్వతిహెూమం గురించి పండితులు బ్రహ్మశ్రీ పూరణ బ్రహ్మ శ్రీ తీగుళ్ల విషు శర్మ వివరిస్తూ సరస్వతి హెూమం అనేది జ్ఞానం, మేధస్సు వాక్చాతుర్యం కొరకు సరస్వతి దేవి ఆశీర్వాదం పొందడానికి చేసే ఒక వైదిక కర్మ అని తెలిపారు ఈ హెూమం చేయడం ద్వారా విద్యార్థులు తమ విద్యా ప్రగతి, జ్ఞాపకశక్తి, సామర్థ్యాలను మెరుగు పరుచు కోవచ్చు, అలాగే వృత్తి జీవితంలో విజయం సాధించవచ్చు ఈ హెూమం చేసుకోవడం వలన నేర్చుకునే శక్తినిపెంపొందించడానికి, అభ్యాసంలో అడ్డంకులను తొలగించడానికి సహాయపడుతుంది అని వివరించారు. సరస్వతి హెూమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు వివరిస్తూ విద్యా ప్రగతిలో వుండేదుకు విద్యార్థులు పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించడానికి మరియు తమ విద్యా రంగంలో విజయం సాధించడానికి ఈ హెూమం చేస్తారు. జ్ఞాపకశక్తి తెలివితేటలు తార్కిక నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. వాక్చాతుర్యం కళలు





వాక్శక్తిని పెంచి, ఏకళారూపంలో నైనారాణించడానికి సహాయపడుతుంది. అడ్డంకులను తొలగించడం విద్య, జ్ఞానం పొందడంలో ఉన్న అడ్డంకులను తొలగించి, వ్యక్తిలో జ్ఞాన దాహాన్ని ప్రేరేపిస్తుంది. ఈ హెూమం ఎప్పుడు చేయాలి అంటే సాధారణంగా, సరస్వతి దేవికి అత్యంత పవిత్రమైన తిథి అయిన "పంచమి" రోజున ఈ హెూమం చేయడానికి సిఫార్సు చేస్తారు. సరస్వతి హెూమం ఎందుకు చేయాలి సమాజంలో, ముఖ్యంగా విద్యా రంగంలో ఉన్నవారికి దైవిక ఆశీర్వాదాలు, జ్ఞానం, జ్ఞానం పొందడానికి ఇది ఒక ప్రభావవంతమైన మార్గం అని పండితులు తెలుపుతున్నారు అలాగే అక్షరాబ్యాస విశిష్టతను పండితులు వివరిస్తూ అక్షరాభ్యాసం (విద్యా ప్రారంభం) అనేది పిల్లలకు విద్యను ప్రారంభించే సాంప్రదాయక ఆచారం, ఇది సాధారణంగా వసంత పంచమి నాడు లేదా దసరా పండుగ వంటి పవిత్రమైన రోజున జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో, పిల్లల తల్లిదండ్రులు లేదా పూజారి బియ్యంతో నిండిన ప్లేట్ మీద లేదా స్లేట్ మీద అక్షరాలు "ఓం" లేదా పిల్లల పేరును రాయించి, విద్యకు నాంది పలుకుతారు. అక్షరాభ్యాసం ఎప్పుడు చేస్తారు వసంత పంచమి లేదా మంచి రోజులలో మూల నక్షత్రం రోజునఈ పవిత్రమైన రోజున అక్షరాభ్యాసం చేయడం ఒక సంప్రదాయం దసరా నవరాత్రుల సమయంలో కూడాఅక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహిస్తారు. సరస్వతి ఆలయంలో మూల నక్షత్రం రోజున అక్షరాభ్యాసాలు చేస్తారు. అక్షరాభ్యాసం చేసే విధానం ఏమిటి పవిత్రత ఎలా చేయాలి బియ్యం గింజలతో నిండిన ప్లేట్ లేదా స్లేట్‌ను సిద్ధం చేస్తారు బియ్యం మీద "ఓం" లేదా పిల్లల పేరుతో అక్షరాలు రాస్తారు.పూజారి లేదా పెద్దల సహాయంతో పిల్లలు ఆ అక్షరాలను అనుసరించి రాయడం ప్రారంభిస్తారు. ప్రాముఖ్యత ఇది పిల్లల విద్యకు ప్రారంభమైన శుభ సందర్భం.జ్ఞాన దేవత అయిన సరస్వతి దేవి ఆశీర్వాదంతో అక్షర జ్ఞానాన్ని పొందుతారని నమ్ముతారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారికి నిత్యార్చనలు చేశారు తదుపరి సరస్వతి అలంకారం చేసి భక్తులకు దర్శనం ఇచ్చారు తదుపరి హెూమాది కార్యక్రమాలు చిన్న పిల్లలచే అక్షరాబ్యాసలు నిర్వహించారు ఏ వేడుకల్లో ఆలయ పరిసరాలు పండగ శోభ సంతరించుకుంది తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. పూజల అనంతరం విచ్చేసినటువంటి సుమారు 300 ల మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ ఉత్సవంలలో ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు , పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే మా బలగం..

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బి ఆర్ఎస్ సత్తా చాటుతుంది పార్టీ అధ్యక్షుడు కృష్ణ హరి అధికార ప్రతినిధి అందే సుభాష్

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ):
ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు నాయకులు కు దశ దిశ నిర్దేశం చేస్తూ పార్టీ కార్యకర్తలందరూ కృషితో ఏకతాటిగా అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేసినందుకు సిద్ధంగా ఉన్నామని ప్రతి కార్యకర్త సైనికులు వలె ప్రతి నీటి బిందు ఒడిసి పట్టిన ప్రతి ఓటును టిఆర్ఎస్ కి వేసే విధంగా కార్యకర్తలకు పార్టీ ఉద్దేశం మన ప్రభుత్వం చేసిన మంచి పనులు పథకాలను నేటి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఎగొట్టిన వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఆకుల మురళీమోహన్ గౌడ్ కార్యకర్తల కోరారు .బతుకమ్మ పండుగ




కనీసం బతుకమ్మ చీరలు కూడా ఇవ్వలేదు ప్రభుత్వమని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి నరసింహారెడ్డి , సుభాష్, ఆకుల మురళి గౌడ్, జబ్బార్ ,ఇల్లెందుల శ్రీనివాస్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి ,సీత నాయక్ ,నామిల కొండ శ్రీనివాస్ ,నర్సాగౌడ్, సురేష్ ,బాబు, నర్సింలు, పార్టీ కార్యకర్తలందరూ పాల్గొన్నారు.

# రాంలీల ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ

చొప్పదండి, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):
విజయదశమిని పురస్కరించుకొని చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 2న రాంలీల నిర్వహించేందుకై సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించి అనంతరం కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాంలీలా ఉత్సవ సమితి కన్వీనర్ మహేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వద్లూరి ఆంజనేయ రాజు, ముఖ్య అతిథులుగా ప్రముఖ సంగీత దర్శకులు హనుమాన్, మిరాయి సినిమాల ఫేమ్ గౌర హరి, రామబాణం సంధించడానికై సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విచ్చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు



చేస్తున్నట్లు వివరించారు.కావున హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో-కన్వీనర్లు మోలుమూరి రమేష్, బత్తిని ప్రశాంత్, గుండేటి శివశంకర్, మంచికట్ల మల్లేష్, చిలుకునూరి మహేష్ నాయకులు గుర్రం ఇంద్రసేనా రెడ్డి, ఇప్పనపెల్లి సాంబయ్య, మోగిలి మహేష్, సారయ్య, కిట్టు గౌడ్, చెట్ల రాంకిషన్, కొక్కుల కనకయ్య, గుర్రం ఆనంద రెడ్డి, రవీందర్ రెడ్డి, ఉడుత శంకరయ్య, వద్లూరి సుధాకర్, సంగ నరేష్, దండే రవీందర్, మహేష్, అనుమండ్ల సత్యం, చల్ల అనూష్, పొన్నాల తిరుపతి, గుండేటి వెంకటరమణ, జిట్ట కుమార్, గుర్రం సమర్, అనుకారి సాయికృష్ణ, తాడూరి రామకృష్ణ శివ కృష్ణ, అర్ధవెల్లి శ్రీనివాస్, జాగిరి రాజేందర్, సిరిపురం శ్రీనివాస్, అజయ్, మహేష్ పాల్గొన్నారు.

## జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో మహా సరస్వతి దేవి అలంకరణలో దుర్గ దేవి

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి):
జయ దుర్గసేవ సమితి ఆధ్వర్యంలో మహా సరస్వతి దేవి అలంకరణలో దుర్గదేవి 8వ రోజు సోమవారం అమ్మవారు దర్శనం ఇచ్చారు. విద్యార్థుల చే సరస్వతి పూజ మరియు సప్తశతి పారాయణము మంత్ర పుష్పంము నవగ్రహ కళాశాలకు మతాలచే కుంకుమ పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నప్రసాదము పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవ సమితి సభ్యులు భక్తులు, భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న సేన అధ్యక్షుడిగా ఆలకుంట రాజు

మల్లాపూర్ సెప్టెంబర్ 29,ప్రజాజ్యోతి:
మల్లాపూర్ మండల కేంద్రంలోని వడ్డే ఓబన సేన



అధ్యక్షునిగా ఆలకుంట రాజును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బోదాసు పాపారావు, గౌరవ అధ్యక్షుడిగా బోధసు సాయిలు, క్యాషియర్ గా అల్లెపు నరేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సభ్యులుగా సూర్య నర్సయ్య, అల్లెపు మహేష్,సుర పాపయ్య, సుర వెంకటేష్, గండికోట శీను, బోధసు శేఖర్, అల్లకుంట రాజ్ కూమార్, బోదాస్ మహేష్, దుర్గయ్య, రాజా రెడ్డి, చంద్రయ్య, వెంకటేష్, రాజశేఖర్, ను ఎన్నుకున్నారు.

# పండుగ గడిచేదెట్లా..?

- మూడు నెలలుగా అందని జీతాలు
- కన్నీరు మున్నీరు అవుతున్న పంచాయతీ కార్మికులు
- నిధులు విడుదల చేయాలని కార్మికుల డిమాండ్

**పండుగ గడిచేదెట్లా...? అంటూ పంచాయతీ కార్మికులు కన్నీరు మున్నీరు అంటున్నారు.తెలంగాణ పెద్ద పండుగ దసర పండుగకు పంచాయతీ కార్మికులు పస్తులు ఉన్నట్లేనా అని ప్రభుత్వాన్ని కార్మికులు ప్రశ్నిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తయింది.కాగా ఈ నేపథ్యంలో గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాలలో మల్టీపర్పస్ పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలల జీతాలు ప్రభుత్వం ఇవ్వడం లేదు.**

రామడుగు, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):
కార్మికులు ప్రతిరోజు గ్రామాలలో ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం వరకు గ్రామంలోని వీధులను శుభ్రం చేస్తూ మురికి కాలువలలో చెత్తాచెదారం ను తొలగించి పనిచేస్తున్నారు.అలాగే గ్రామంలో ప్రజలందరికీ తాగునీటి కోసం నీటి సరఫరా పంపుఆపరేటర్ ద్వారా సరఫరా జరుగుతున్నాయి. గ్రామాల్లో అన్ని వీధులలో రాత్రి వేళలో చీకటి ఇబ్బంది ఉండకుండా పారిశుధ్య కార్మికులలో మల్టీపర్పస్ ఎలక్ట్రిషన్ గా పనిచేసే కార్మికులు చెడిపోయిన వీధిలైట్లను ఎప్పటికప్పుడు




అమర్చుతూ చీకటి నుండి ఇబ్బంది లేకుండా చేస్తున్నారు.గ్రామాల్లో ప్రతినిత్యం లేచినప్పటి నుండి రాత్రి నిద్ర పోయే వరకు అహర్నిశలు పనిచేస్తున్నప్పటికీ గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదు.దీంతో బతుకమ్మ దసరా పండుగ ఖర్చులకోసం డబ్బులు లేకుండా పస్తులు ఉండే పరిస్థితి దాపురించింది. దీంతో కార్మికుల కుటుంబాల్లో జీతాలు ఇవ్వకపోవడంతో ఆందోళనలో నెలకొన్నది.మరి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలల జీతాలు ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల ముత్తారెడ్డి, గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా తమ స్థలంలో అక్రమంగా కాలువ తవ్వారని, దీనిపై





చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరం మమత రోడ్డుకు చెందిన సాంబశివరావు, తనకు స్వాతంత్ర సమరయోధుల పెన్షన్ వస్తున్నదని, తనకు ప్రభుత్వ ఇండ్ల స్థలం లేదా వ్యవసాయ భూమి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం ఎస్.ఆర్.అండ్ బి.జి.ఎన్.ఆర్.కళాశాల మైదానం నందు దీపావళి షాపులు ఏర్పాటు చేయటకు అనుమతి ఇప్పించాలని కోరుతూ వ్యాపారస్థులు దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జెడ్పీ సీఈఓ దీక్షా రైనా,జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి:

ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లా పంచాయతీల సమగ్రాభివృద్ధి కోసం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా




ఆది కర్మయోగి కార్యక్రమం క్రింద ఉన్న 130 గ్రామ పంచాయతీలలో విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం అత్యవసరమని అన్నారు, గ్రామాల అభివృద్ధి కోసం బోర్వెల్ మరమ్మతులు, కొత్త బోర్వెల్‌లు, రోడ్లు, వాటర్ ట్యాంకులు, విద్యుత్ సదుపాయాలు, వ్యవసాయ ఆధునికీకరణ, డ్రోన్ల వినియోగం, ట్రాక్టర్లు, వాటర్ సెట్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, విద్యార్థుల కోసం డైనింగ్ హాల్స్, వైద్య సౌకర్యాలు, గ్రామాలలో పంట విస్తీర్ణం వివరాలు వంటి అంశాలను చేర్చి నివేదికలు సమర్పించాలని సూచించారు. సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని గ్రామ పంచాయతీలలో ఆదిశేవా కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను ఐటీడీఏ పీవో రాహుల్ పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు, అక్టోబర్ 2న ఆది కర్మయోగి అభియాన్ అమలవుతున్న 130 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలనీ, ఆ గ్రామసభలలో ప్రజల అవసరాలు, అభివృద్ధి సూచనలు, కార్యాచరణలపై చర్చించి వాటిని ప్రణాళికల్లో ప్రతిబింబింపజేయాలని తెలిపారు. గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సంబంధిత శాఖలు పారదర్శకంగా, సమయపాలనతో కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి కోటమైసమ్మతల్లి

## -వచ్చే నెల 2 నుండి జాతర ప్రారంభం

## -ఏర్పాటు పూర్తి చేస్తున్న దేవాదాయశాఖ

**తెలంగాణ రాష్ట్రంలో జరిగే అమ్మవారిజాతరలో మేడారం తర్వాత రెండవ అతి పెద్దదిగా చెప్పుకునే జాతర కోటమైసమ్మ మహాజాతర అక్టోబర్ 2 నుండి 7వరకు వారం రోజులు నిర్వహించేందుకు దేవాదాయశాఖ ఆద్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలో గల కోటమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ప్రతీ ఏటా విజయదశమిని పురస్కరించుకొని వారం రోజుల పాటు జాతర కొనసాగుతుంది. ఈ జాతరలకు తెలుగు రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు.**

కారేపల్లి, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి :

కొలిచిన భక్తుల కోరికలు తీర్చే దేవతగా ప్రసిద్ధికెక్కిన కోటమైసమ్మ అమ్మవారి శరన్నవరాత్రి మహెూత్సవాలు ఈనెల 22 నుండి అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ స్థల పురాణం చరిత్ర ఖమ్మం జిల్లా,సింగరేణి మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో సుమారు 500 సం ల క్రితం నాటి గుట్టమీద దట్టమైన అటవి ప్రాంతంలో పులుల సంచారం



ఎక్కువగా వుండేది.అక్కడ పశువులు కాసే కాపరులు ఈ పులుల నుండి పశువులను కాపాడాలని భగవంతున్ని ప్రార్ధించుచున్న క్రమంలో అమ్మవారి రూపంలో ఆ పశువుల కాపరులకు కనిపించి పులుల నుండి పశువులను కాపాడటం జరిగింది. అమ్మవారు ఒక పశువుల కాపరికి కలలో కనిపించి కోటను నిర్మించమని ఆజ్ఞాపించడంతో పశువుల కాపరులు కోటను నిర్మించి



కోటమైసమ్మ అమ్మవారిగా నామకరణం చేసినారు. అట్టి ప్రదేశము నుండి గ్రామ పొలిమేరలో వున్నటువంటి ఒక మంచినీటి బావిలో సొరంగము వున్నది.ఆ మంచినీటి బావి నుండి మంచినీరు త్రాగటానికి తీసుకెళ్ళేవారు.నెలసరి వచ్చినవారు ఎవరైనా ఆ బావి వద్దకు వెళితే ఆ బావి నీళ్ళు దుర్వాసనతో త్రాగటానికి పనికి రాకుండి పోయేవి.ఇప్పటికీ కూడా ఇదేవిధంగా జరుగుచున్నది.ఆ బావిలో ముక్కోటి దేవతలు స్నానము చేస్తారని ప్రజల నమ్మకం. ఉసిరికాయలపల్లి ఊరు నుండి ఇల్లందుకు కాలినడకన మార్గము కలదు.ఒకరోజు పర్సా కృష్ణారావు రామచంద్రయ్య పటేల్ దారి బాటన వెళుతుంటే 1948 సం లో



రజాకార్లు వెంబడించారు. వీరి నుండి రక్షిస్తే అమ్మవారికి గుడి కట్టిస్తానని మనసులో అనుకున్నారు.ఇప్పచెట్టు గుహలో దాక్కున్నారు.వారి నుండి రక్షించబడి,అమ్మవారిని ఈ ప్రదేశమునందు శ్రీ బొమ్మల నర్సయ్య శిల్పిచే అమ్మవారిని శిలగా చెక్కించి ఈ ప్రాంత దొరగారైన శ్రీ పర్సా కృష్ణారావు - దమయంతి దంపతులు ప్రతిష్ఠించి నిర్మించడం జరిగింది.అదేక్రమంలో ఆనాటి నుండి ప్రతియేటా శ్రీ పర్సా కృష్ణారావు ఆధ్వర్యంలో దసరా నవరాత్రులు జాతర ఉత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించేవారు. శ్రీ పర్సా కృష్ణారావు - దమయంతి తదనంతరం వారి కుమారుడు శ్రీ డా పర్సా పట్టాభి రామారావు - విజయలక్ష్మి ఆధ్వర్యంలో దినదినాభివృద్ధి చెందుతూ నాటి కాలం నుండి నేటి వరకూ నవరాత్రులు,జాతర అత్యంత వైభవోపేతంగా జరుగుచున్నవి జరుగుతున్నాయి.

వారంరోజుల పాటు ఆలరింపజేయనున్న వినోదం వివిధ ప్రాంతాలకు చెందిన వ్యాపారులు ఇప్పటికే జాతర ప్రాంగణంలో వినోదాత్మక పరికరాలను ఏర్పాటు చేస్తున్నారు. జాతరను పురస్కరించుకొని ప్రతీ సంవత్సరం ఇక్కడ చిన్నా, పెద్దలకు ప్రత్యేక వినోదపు వాతావరణం సంతరించుకుంటుంది. జాయింట్వేల్ క్స్ ఇక్కడ ప్రత్యేకత. భక్తులు రంగులరాట్నాల మీద కుటుంబ సమేతంగా ఎక్కి ఆనందాన్ని ఆస్వాదిస్తారు. ఈఏడాది మరికొన్ని ప్రత్యేకమైన వినోదాత్మక యంత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జాయింట్వేల్ యాజమానులు తెలుపుతున్నారు.

జాతర ఏర్పాట్లు పూర్తి చేస్తున్న దేవాదాయశాఖ



దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కోటమైసమ్మ జాతర ఏర్పాట్లు ఇప్పటికే తుదిదశకు చేరుకున్నాయి. వారం రోజులు పాటు కొనసాగనున్న జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, కె. వేణుగోపాల చార్యులు తెలిపారు.మహిళా భక్తులకు తాత్కాలిక స్నానపు గదులు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. తాగునీటి కోసం జాతరలో పలు చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.

## మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు

### అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు

### గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు. అభ్యర్థులకు బలమవుతాయి

పాలేరు ఆర్సీ, సెప్టెంబర్29 ప్రజా జ్యోతి:

మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు. ఈ



సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి అని అన్నారు.గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై పిఓ ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమం

### - ఎన్నికల సంఘం నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

### - ఎంపీడీవో బి అశోక్

చంద్రుగొండ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పిఓ ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం అయ్యన్నపాలెం లాక్ష్యా గార్డెన్ లో ఎంపీడీవో





బయ్యారపు అశోక్ ఆధ్వర్యంలో ఎన్నికల విధుల్లో ఉండే పిఓ, ఏపిఓ లకు మాస్టర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బయ్యారపు అశోక్ మాట్లాడుతూ .... నేటి నుంచి ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు ఎన్నికల సంఘం ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్నికలు ముగిసేంతవరకు ఎక్కడ ఎలాంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా అందరూ సమన్వయంగా పనిచేయాలన్నారు. గతంలో ఎన్నికల విధులు నిర్వహించిన సీనియర్లు ఉన్నారని. అలాగే ఇప్పుడు కొత్తగా ఉన్నవారు కూడా ఉన్నారని. వారు మాస్టర్లు ఇచ్చే ట్రైనింగ్ ను అర్థం చేసుకొని ఎన్నికల విధుల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓలు, ఏపీవోలు, ట్రైనర్స్, తదితరులు, పాల్గొన్నారు.

## పగలే వెన్నెల

**పట్టపగలు వెలుగుతున్న లైట్లు**

**ఆఫ్ చేయడం మరిచారా**

**విద్యుత్ దుర్వినియోగం**


**కెఓసి పిఓ అధికారి కార్యాలయం వద్దనే లైట్లు వెలుగుతున్న వైనం**

**అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనమా..**

**ఉన్నతాధికారులు జర దృష్టి సారించరూ**

టేకులపల్లి,సెప్టెంబర్29, ప్రజాజ్యోతి:

కెఓసి పిఓ కార్యాలయ ప్రాంగణంలోని పట్టపగలే సెంట్రల్ లైటింగ్, చుట్టూ ఉన్న లైట్స్ వెలుగుతున్నాయి.కరెంట్‌ను వృధా చేస్తూ పగటి పూట కూడా లైట్స్ వెలుగుతున్నాయి.ఈ దృశ్యం టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ మైన్ లో కనిపించింది. డ్యూటీ సమయం ముగిసే సరికి లైట్లు ఆఫ్ చేయడం వచ్చిన అధికారులు , వారి సొంత డబ్బు ఖర్చుపెట్టి కరెంట్ బిల్లు కట్టడం లేదు కదా అందుకే అంత నిర్లక్ష్యమా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వేళల్లో లక్షలలో జీతాలు తీసుకుంటూ



వృత్తికి న్యాయం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి ఎలక్ట్రిషన్ లపై చర్యలు ఉంటాయా, సింగరేణి అధికారులకు ఈ పట్టింపులు ఉండవా పలువురు ప్రశ్నిస్తున్నారు. సింగరేణిలో పనిచేసే కాంటాక్ట్ కార్మికులు చిన్న తప్పు చేస్తే రోజులకొద్దీ వారాల కొద్ది డ్యూటీలు ఆపుతూ వారి కుటుంబ పోషణ భారంగా అవుతున్న వారి గురించి పట్టించుకోని సింగరేణి అధికారులు, వారి సంస్థలో పనిచేస్తున్న అధికారులు మాత్రం విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఇలాంటి తప్పులు ఎన్ని జరిగినా చూసి చూడనట్టు వదిలేస్తున్నారు అనడానికి ఇదే నిదర్శనమని పలువురు తెలుపుతున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఎటువంటి చర్య తీసుకుంటారో అని పలువురు అడుగుతున్నారు. ఇది ఎక్కడో కాదండి పి ఓ కార్యాలయం ముందే లైట్ వెలుగుతుంటే అధికారులు మాత్రం ఏమీ పట్టనట్టు ఉండడంపై అంతర్యమేమిటి. కరెంటు తయారీకి బొగ్గు మనమే ఇస్తున్నాం కదా కరెంట్ బిల్లు మన జేబులో నుంచి కట్టట్లేదు కదా అని నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టి సహకరించాలని పలువురు కోరుకుంటున్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

చివ్వెంల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి): చివ్వెంల మండలం గుంజలూరు గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ



సందర్భంగా గ్రామంలోని ఆడపడుచులు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలతో గౌరీ దేవిని పూజించే సంప్రదాయం మన తెలంగాణ రాష్ట్రం లోనే ఉందన్నారు.మన సాంప్రదాయాన్ని భావితరాలకు అందించే విధంగా కృషి చేయాలన్నారు.బతుకమ్మను మన ఇంటి దేవతగా పూజించే సాంప్రదాయం ఆనాదిగా వస్తుందని చెప్పారు.మహిళలు ఆడుతూ పాడుతూ నిర్వహించే బతుకమ్మ తో ప్రేమ,స్నేహం, బంధుత్వం, ఆప్యాయత, అనురాగం, ఏర్పడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో దోసపాటి పూలమ్మ, దారోజు విజయ,కీర్తి స్వర్ణకుమారి,పెదపోలు విజయలక్ష్మి,దోసపాటి పావని,దారోజు సంధ్య,కీర్తి అక్షయ శ్రీ,పెదపోలు అభిజ్ఞ శ్రీ,దోసపాటి అక్షయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

లిమిటెడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 14న విచారణ జరిగే అవకాశం ఉన్నది. న్యాయవాది గౌతమ్ అవస్థి దాఖలు ఈ పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 6 నాటి టర్మ్ షీట్‌లో పేర్కొన్న నిబంధనలు, షరతులపై గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది సహారా గ్రూప్. పెండింగ్‌లో ఉన్న సహారా గ్రూప్ కేసుల్లో దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తులో కోర్టు ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ ఆదేశాలకు అనుగుణంగా.. అనుమతి పొందిన తర్వాత ఎస్ఐసీసీఎల్, సహారా గ్రూప్ కొన్ని చరాస్తులు, స్థిరాస్తుల అమ్మకాలను చాలా కష్టంతో చేయగలిగాయని తెలిపింది. ఈ నిధులను సెబీ–సహారా రీఫండ్ ఖాతాలో జమ చేశారు. మొత్తం రూ.24,030 కోట్ల ప్రిన్సిపల్ మొత్తంలో సహారా గ్రూప్ తన చరాస్తులు, స్థిర ఆస్తుల అమ్మకం, లిక్విడేషన్ ద్వారా సుమారు రూ.16వేల కోట్లు సేకరించి, సెబీ–సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసింది అని తెలిపింది. ఎస్టేట్ బ్రోకరేజ్ కంపెనీల సేవలను ఉపయోగించినప్పటికీ సహారా గ్రూప్ ఆస్తులను లిక్విడేట్ చేయడం, విక్రయించడంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అసమర్థతను ఎత్తి చూపుతూ.. సెబీ–సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసిన మొత్తాన్ని చాలా కష్టంతో, దరఖాస్తుదారు, సహారా గ్రూప్ ప్రయత్నాల ద్వారా జమ చేశామని ఎస్ఐసీసీఎల్ తెలిపింది. నవంబర్ 2023లో సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణం తర్వాత.. గ్రూప్ తన ఏకైక నిర్ణయాధికారిని కోల్పోయిందని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. ఆయన తన జీవితకాలంలో గ్రూప్ తరఫున అన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు సహారా గ్రూప్ రోజువారీ వ్యాపార కార్యకలాపాలు, నిర్వహణలో పాల్గొనలేదని.. అయితే పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడాలనే కుటుంబ సభ్యుల కోరికను దృష్టిలో ఉంచుకుని సహారా గ్రూప్ ఆస్తులను సాధ్యమైనంత ఎక్కువ ధరకు విక్రయించాలని.. ఈ కోర్టు జారీ చేసిన ఆదేశాలను పాటించాలని, సహారా గ్రూప్ బాధ్యతలను తీర్చాలని, ప్రస్తుత ధిక్కార చర్యలను ముగించాలని నిర్ణయించినట్లుగా పిటిషన్‌లో పేర్కొంది. వాటాదారుల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా సహారా గ్రూప్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఐసీసీఎల్ తెలిపింది.ఎస్ఐసీసీఎల్ ప్రకారం.. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, ఆచరణీయమైన ఆఫర్లు లేకపోవడం, అనేక పెండింగ్ వ్యాజ్యాల కారణంగా ఈ ప్రయత్నాలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వలేదని.. ఇది సమష్టిగా కొనుగోలుదారుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, ఆస్తుల మార్కెట్ సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేసిందని తెలిపింది. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు, సహారా గ్రూప్, ఇతర సీనియర్ అధికారులపై బహుళ దర్యాప్తు సంస్థలు విచారణలు ప్రారంభించడం ద్వారా ప్రయత్నాలు మరింత క్లిష్టంగా మారాయని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. తాము పేర్కొన్నవన్నీ సమాంతర, సమన్వయం లేని చర్యలు పెట్టుబడిదారులు, డిపాజిటర్ల మనసులో గందరగోళం, విరుద్ధమైన కథనాలు, అవసరమైన అనుమానాలను సృష్టించడమే కాకుండా సహారా గ్రూప్ తన ఆస్తులను డబ్బు ఆర్జించడానికి, కోర్టు ఆదేశాలను పాటించడానికి చేస్తున్న ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయని పిటిషన్‌లో వెల్లడించింది.

# స్థానిక సమరానికి బీజేపీ సై..

మొదటిపేజీ తరువాయి..

పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు. ఇంకో నాలుగు జిల్లాల్లో యాత్ర చేయాల్సి ఉందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను తామే గెలువబోతున్నామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, ఈ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్‌తో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ ఎన్నికల ఫలితాలు దానికి నిదర్శనంగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రపతి, గవర్నర్ల పేర్లతో ఇప్పటివరకు ఎన్నికలను అనవసరంగా ఆలస్యం చేసిందని రాంచందర్ రావు విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఇప్పుడు రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా పూర్తి విరక్తితో ఉన్నారని ఆయన ఆరోపించారు. తమ పార్టీ విజయానికి బలమైన పునాదులు ఉన్నాయని రాంచందర్ రావు తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు.

# కృష్ణానది ఉధృతి తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలో ప్రవహిస్తున్నటువంటి కృష్ణా నది ఉగ్రరూపానికి వరద నీరు చేరినటువంటి వాసు నగర్ ప్రాంతాన్ని సోమవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పర్యటించారు. మనుషులకు పశువులకు ప్రాణ నష్టం లేకుండా ఉండడం సంతోషకరమని ఎవరికి ఏ ఆపద కలగకుండా అధికారులు



తీసుకున్న చర్యలకు నిదర్శనం మన్నారు. వరద ఉధృతి తగ్గుముఖం పట్టిన తర్వాత వరద తాకిటికి ముంపుకు గురైనటువంటి పంట పొలాలకు పంట నష్టాన్ని అంచనా వేసి తగు చర్యలు తీసుకోవాలని మంత్రి తాసిల్దార్ కు ఆదేశించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని ప్రస్తుతం సురక్షిత ప్రాంతంలో ఉన్నవారికి అన్ని రకాలుగా



సౌకర్యాలు కల్పించాలని పోలీస్,రెవెన్యూ అదికారులను ఆదేశించారు. కర్ణాటక మహారాష్ట్రలో ఉన్న కృష్ణ,భీమా నదులపై ఉన్న డ్యాం లో నుండి దాదాపు ఆరు లక్షల 50వేల క్యూసెక్కుల నీరు దిగువకు వదలడంతో మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణా మండలం నది పరివాహక ప్రాంతంలో ఉన్న వాసునగర్ లో నివాసాల్లోకి వరద నీరు చేరడం పంటలు మునిగిపోవడం గత కొన్ని సంవత్సరాలు నుండి చూస్తున్నదే అని వారన్నారు. క్రిష్ణానది ఉగ్రరూపం దాల్చడంతో అధికారులను రెండు రోజుల క్రితం అప్రమత్తత చేయడంతో ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలైందని మంత్రి అన్నారు. వరద ప్రాంతంలో లోతట్టు ప్రాంతాలకు ఎవరిని వేళ్ళని ఇవ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తాత్కాలికంగా పునరావసంలో ఉన్నవారికి కనీస సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాంలాల్ రాథోడ్,ఎస్సైలు నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి,పోలీసు,రెవెన్యూ అధికారులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం



మొదటిపేజీ తరువాయి..

ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

# నగరంలో పేదలకు రూ.5కే ల్పాహారం

మొదటిపేజీ తరువాయి..

మధ్యాహ్న భోజనంపై రూ. 24.83 భరించనుంది. దీని వల్ల ఒక్కో వ్యక్తిపై నెలకు సుమారు రూ. 3,000 ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అల్పాహారం కోసం 'హరే రామ, హరే కృష్ణ' సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. సాధారణంగా రూ. 19



ఖర్చయ్యే టిఫిన్‌ను కేవలం రూ. 5కే, అలాగే రూ. 30 ఖర్చయ్యే భోజనాన్ని రూ. 5కే అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మొదటగా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా.. గత 10 సంవత్సరాలుగా లేని రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించిందని, అలాగే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళా సాధికారత కోసం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు సోలార్ ఎ÷–లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల యజమానులుగా చేసే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యుల సంఖ్యను 16 నుంచి 65 వరకు మార్చి, సున్నా వడ్డీకే రుణాలు ఇస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా.. హైదరాబాద్‌లో పనిచేసే వారికి అక్కడే ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని.. కొల్లూరులో ఇళ్లు నిర్మించి ఇవ్వడం వల్ల ఉపయోగం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ.. ఇందిరా క్యాంటీన్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# రంగారెడ్డి-పాలమూరు ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా.?

మొదటిపేజీ తరువాయి..

రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ అయినా హరీష్ రావు అయిన చర్చకు రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తా అని అన్నారు. లేదంటే మీరు రాజీనామా చేస్తారా.. అని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందో రాదో అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఏం మాట్లాడానో పూర్తి వీడియో చూస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ చర్చకు వస్తే.. పూర్తి వీడియో చూపిస్తా అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు రూ.8 లక్షల కోట్లు బాకీ ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పులి పంజా విసిరితే బీఆర్ఎస్ గద్దె దిగిందని మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు.


# సినీ కార్మికుల సమస్యలపై కమిటీ

మొదటిపేజీ తరువాయి..

పాటు, టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు, సినీ కార్మిక సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు ఈ కమిటీలో సభ్యులుగా నియమితులయ్యారు. కార్మికశాఖ అడిషనల్ కమిషనర్ కన్వీనర్, సభ్యుడిగా ఉంటారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి కేఎల్ దామోదర్ ప్రసాద్, నిర్మాత యార్లగడ్డ సుప్రియ సభ్యులుగా ఉంటారు. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్, అనుబంధ యూనియన్ నుంచి వల్లభనేని అనిల్ కుమార్, అమ్మిరాజు కనుమిల్లి సైతం ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.తొలిసారిగా ఈ కమిటీ ఏర్పాటు చేయడంతో సినీ పరిశ్రమకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించి, కార్మికులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొన్ని రోజుల కిందట కొందరు టాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు, దర్శకులు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన సమయంలో కమిటీ ఏర్పాటుపై ప్రస్తావించారు. తాజాగా కమిటీ ఏర్పాటు చేసింది తెలంగాణ ప్రభుత్వం. ముఖ్యంగా, కార్మికుల జీతాలు, పనివేళలు, భద్రతా ప్రమాణాలు, ఇతర సంబంధిత అంశాలను కమిటీ పరిశీలించనుంది. ఈ కమిటీ ఏర్పాటు నుంచి రెండు నెలల్లో సినీ కార్మికుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించాలని సమయం కేటాయించారు. ఈ నివేదికలో, సినీ పరిశ్రమలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, చట్టాలు, నిబంధనల మార్పులు ప్రతిపాదించనున్నారు.సినీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన కమిటీ మొదటి అధికారిక సమావేశం దసరా తర్వాత జరగనుంది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, సినీ పరిశ్రమలోని వివిధ సమస్యలను చర్చించి, వాటిపై తమ సలహాలు, సూచనలు ఇస్తారు. సినీ కార్మికుల సమస్యలు, ముఖ్యంగా వేతనాల పెంపు, పని గంటలు, భద్రత, ఆరోగ్య సంబంధిత అంశాలపై త్వరలో సమగ్రంగా పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కమిటీ తమ నివేదిక సమర్పించనుంది. ఈ కమిటీలోని సభ్యులు, సినిమాటోగ్రఫీ, మేకప్ ఆర్టిస్టులు, కార్మికులు, సౌండ్ టెక్నీషియన్లు, ఇతర సాంకేతిక సిబ్బంది, షూటింగ్ సమయంలో భాగస్వామ్యంగా ఉన్న ఇతర వ్యక్తుల జీవితాలలో మార్పు తీసుకురావడంపై చర్చించనున్నారు. కమిటీ రూపొందించే నివేదిక ఆధారంగా, తెలంగాణ ప్రభుత్వం సులభంగా చర్యలు తీసుకుంటుంది.









Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967